### పంట నష్ట వివరాలను కేంద్ర బృందానికి వివరించిన స్పెషలాఫీసర్



16లో.. ఎస్. క్రిష్ణ ఆదిత్య, ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి


# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

గురువారం 3, ఆగష్టు , 2023 16 పేజీలు


## బొగ్గు రవాణ కుంటుపడకుండా
# చర్యలు చేపట్టాలి



16లో..

కోల్‌బెల్ట్, ప్రభాతవార్త : వర్షాల కారణంగా బొగ్గు రవాణ కుంటుపడకుండా చూడాలని, అత్యవసర వినియోగం కోసం బొగ్గును గ్రౌండ్ స్టాక్ చేసుకోవాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సింగరేణి భవన్ నుండి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

## ఓరుగల్లు జంట నగరాల్లో
# పర్యటించిన గవర్నర్



ప్రభాతవార్త-హన్మకొండ: వరంగల్ జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసైసౌందర్యరాజన్ బుధవారం ముంపు ప్రాంతాలను పర్యటించి పరిశీలించారు. గవర్నర్ పరిశీలించిన ప్రాంతాలు జవహర్ నగర్, నయీమ్ నగర్, భద్రకాళి బండ్, ఎన్టీఆర్ నగర్, ఎన్ఎన్ నగర్ ప్రాంతాలను పర్యటించి నష్టం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

2 లో..

ముంపుకు గురైన ప్రాంతాల పరిశీలన
బాధితులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటాం
రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసైసౌందర్యరాజన్

## జనగామ సీటుపై బీఆర్ఎస్‌లో
## ఆడియో లీక్
# కలకలం!

2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో ఆడియో లీక్ బుధవారం కలకలం సృష్టించింది. జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, నర్మెట జడ్పీటీసీ శ్రీనివాస్ మధ్య జరిగిన ఫోన్‌కాల్ సంభాషణ లీక్ కావడంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. జనగామ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ టికెట్‌ను ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి కాకుండా పల్లారాజేశ్వర్‌రెడ్డి లోకల్ వ్యక్తి కాబట్టి అతనికి సపోర్ట్ చేద్దామని జడ్పీచైర్మన్ వ్యాఖ్యానించడం, పల్లాకు టికెట్ ఇవ్వాలని



## పోలీస్‌సిబ్బంది ఆరోగ్యమే
# మా ప్రథమ ప్రాధాన్యత



16లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త : నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించవద్దని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. బుధవారం పోలీస్ అధికారుల సిబ్బంది యొక్క ఆరోగ్య

# ఓరుగల్లు జంట నగరాల్లో పర్యటించిన గవర్నర్



(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా జవహర్ నగర్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గవర్నర్ డాక్టర్ తమిళ సౌందర్య రాజన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు వరంగల్,హనుమకొండ ప్రాంతాలలో అనేక లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని ఈ ప్రాంతాలలోని ప్రజలు ఆదుకునేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేశానని ఆమె అన్నారు.ఇది చాలా దురదృష్టకరం అనేక ముంపు ప్రాంతాలలో దెబ్బతిన్న రోడ్డు,డ్రైనేజీ వ్యవస్థ వెంటనే పునరుద్ధరించుటకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ ప్రాంతంలోని ప్రజలకు రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఆమె అన్నారు.అయితే భారీ వర్షాలకు ముంపు గురికాకుండా ఈ ప్రాంతాలలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి తగిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచించనున్నట్లు ఆమె అన్నారు.వరదలు వచ్చినప్పుడు లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసే విధంగా,వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించుటకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని ఆమె కోరారు.ప్రజలకు నిత్యవసర సరుకులు ఆహారం అందించడానికి రెడ్‌క్రాస్ సొసైటీ స్థానిక అధికారులు తగిన చర్యలు చేపట్టనున్నట్లు గవర్నర్ తెలిపారు.ముంపు ప్రాంతాలలో ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముంపు ప్రాంతాలలో ఇప్పటికే కేంద్ర బృందం పరిశీలించినట్టు ఆమె తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో కమిషనర్ రిజ్వానా భాషా, వరంగల్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, ఈవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**గవర్నర్‌కు ఘన స్వాగతం:**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ సౌందర్య రాజన్ బుధవారం వరంగల్ పర్యటన సందర్భంగా ఉదయం 8:30 గంటలకు స్థానిక నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటి)కి చేరుకున్నారు.ఈ సందర్భంగా గవర్నర్‌కు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, కమిషనర్ షేక్ రిజ్వానా భాషా, ఆర్డీవోలు రమేష్ కుమార్, వాసు చంద్ర గవర్నర్‌కు ఘన స్వాగతం పలికారు.

# జనగామ సీటుపై బీఆర్ఎస్‌లో ఆడియో లీక్ కలకలం!

(మొదటి పేజీ తరువాయి..)

సీఎం కేసీఆర్‌కు వినతిపత్రం ఇద్దామని, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి నాన్‌లోకల్ వ్యక్తి కాబట్టి పల్లాకు మద్దతు ఇద్దామని ఫోన్‌కాల్‌లో సంభాషించారు. జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి వ్యతిరేకంగా టికెట్ ఇవ్వవద్దని అంటుండగా, మరోవైపు ముత్తిరెడ్డి కుమార్తె బహిరంగంగా తనతండ్రిపై కేసులు పెట్టి భూవివాదం జరుగుతుండగా ప్రస్తుతం జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్ మధ్య జరిగిన ఫోన్‌కాల్ సంభాషణ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో విస్తృత తనిఖీలు



చర్ల ప్రభాతవార్త:

మావోయిస్టు వారోత్స వాల నేపథ్యంలో పోలీసులు నిఘాకు కట్టదిట్టం చేసారు. జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు జరగనున్న మావోయిస్టు వారోత్స వాల సందర్భంగా ఎటువంటి అలజడులకు అస్కారం లేకుండా పోలీసులు సరిహద్దులను కట్టుదిట్టం చేసారు. చర్ల మండల కేంద్రంతోపాటు మారుమూల గ్రామాలలో సైతం విశృత తనిఖీలు చేపట్టారు. రాత్రి సమయంలో గస్తీ నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం చర్ల వెంకటాపురం సరిహద్దు గ్రామం సుబ్బపేటలో ఎస్ఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు వచ్చిపోయే వాహనాల తనికీ నిర్వహించి అనుమానితులను ప్రశ్నించి, వదిలేస్తున్నారు. సరిహద్దు ప్రాజతాలలో కట్టుదిట్టం చేసారు.

# నిషేధిత మావోయిస్టు సభ్యుల అరెస్టు

**-అదుపులోకి తీసుకున్న చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ,సీఆర్పీఎఫ్ బలగాలు**

**-వివరాలు వెల్లడించిన ఏఎస్పీ పారితోష్ పంకజ్**




భద్రాచలం, ప్రభాతవార్త ::

భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తిప్పాపురం అటవీ ప్రాంతంలో చర్ల పోలీసులు, సీఆర్పీఎఫ్ 141 బెటాలియన్ మరియు 81 బెటాలియన్, స్పెషల్ పార్టీ సిబ్బంది సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం పామేడు, రాసపల్లి, కంచాల గ్రామాలకు చెందిన 08 మంది నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకి మిలీషియా సభ్యులు, కమిటీ సభ్యులను అరెస్టు చేశారు. వీరిని భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో బైండోవర్ చేయగా ఏఎస్పీ సమక్షంలో విచారించి వివరాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ .. పట్టు బడిన వారు కుంచాల గ్రామానికి చెందిన మడకం భద్రు, మడకం జోగ, మడివి సన్న, మడివి భీమా, మడివి అంద, రాసపల్లి గ్రామానికి చెందిన మడివి భీమా, కల్మ దూల, కల్మ హడమలుగా గుర్తించడం జరిగిందని వివరించారు. పట్టుబడిన 8 మంది గత రెండు సంవత్స రాలుగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో పామేడ్ ఏరియా కమిటీలోని కంచాల రాసపల్లి ఆర్పీసీ మిలీషియా కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారని, వీరు గత జూలై నెలలో చర్ల మండలం గోరుకొండ, చెన్నాపురం గ్రామాల మధ్య గల బీటీ రోడ్డుకు పోలీసులనే చంపాలనే ఉద్దేశ్యంతో సుమారు 12 కేజీల మందు పాతరను అమర్చిన ఘటనలో మిగతా మావోయిస్టు సభ్యులతో కలిసి పాల్గొన్నారని, అట్టి మందు పాతరను గత నెల 25వ తారీఖున చర్ల పోలీసులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బంది, 81 బెటాలియన్ సీఆర్పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన రోడ్డు తనిఖీలలో గుర్తించి నిర్వీర్యం చేయడం జరిగిందని అన్నారు. అరెస్టు కాబడిన 8 మందిపై చర్ల పోలీసు స్టేషన్ నందు పేలుడు పదార్థాల చట్టం, ఉపా చట్టం, ఐపీసీలోనే పలు సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని, వీరిని జ్యుడిషియల్ రిమాండ్ నిమత్తం భద్రాచలం కోర్టుకు తరలించడం జరుగుతుందని, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ – ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలో తమ ఉనికిని, ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయి నిరాధారణకు గురైందని, తెలంగాణ – ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలో అయినా తమ ఉనికిని చాటుకోవాలనే ఉద్దేశ్యంతో ఛత్తీస్‌ఘడ్ ప్రాంతంలోని ఆదివాసీలను మిలీషియా సభ్యులుగా కమిటీ సభ్యులుగా నియమిస్తూ వారి చేత చట్ట వ్యతిరేక పనులను చేయిస్తున్నారని అన్నారు. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకులు దళ సభ్యులు ఆదేశాల పాటిస్తూ తెలంగాణ ప్రాంతంలో విధ్వంసకర చర్యలకు పాల్పడినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ వారోత్స వాల పేరుతో తెలంగాణ – ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాలలో నివసించే ఆదివాసీ ప్రజలను మీటింగుల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ సరిహద్దు ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టు అమరవీరుల వారోత్స వాల పేరుతో మీటింగులు నిర్వహిస్తూ, అట్టి మీటింగ్‌లకు హాజరుకావాల్సిందిగా తెలంగాణ – ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆదేశాలు జారీ చేస్తున్నారని పేర్కొన్నారు. మీటింగ్‌లకు హాజరుకాని ఇంటికి రూ.3వేల చొప్పున జరిమానా విధిస్తామని చెబుతూ మీటింగ్‌కు రాకపోతే ప్రజాకోర్టు నిర్వహించి హతమారుస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని, అదేవిధంగా మీటింగ్‌కు వచ్చే ఆదివాసీలను ఒక్కో ఇంటికి రూ.200లు మావోయిస్టు పార్టీ ఫండ్‌గా తీసుకుని హాజరుకావాలని బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలో గ్రామాలలో మావోయిస్టు పార్టీ తన ఉనికిని,ఆదరణను కోల్పోయి చివరికి ఆదివాసీలను బెదిరిస్తూ మావోయిస్టు పార్టీ కార్యక్రమాలకు హాజరయ్యే విధంగా ఆదివాసీ వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నారని, ఒక వైపు భారీ వర్షాలతో సంబవించిన వరదల వలన ఆదివాసీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉండగా మీటింగుల పేరుతో పార్టీ ఫండ్ పేరుతో బలవంతపు వసూళ్ళకు పాల్పడుతూ ఆదివాసీలను మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, మావోయిస్టు పార్టీ నిర్వహిస్తున్న మావోయిస్టు అమరవీరుల వారోత్స వాల సందర్భంగా మావోయిస్టు పార్టీ ఆదివాసీల పట్ల ఎటువంటి దాడులకు పాల్పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వరదల సమయాల్లోనే కాకుండా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ కార్యకలాపాలను ప్రజలను ప్రతిఘటించడంలో పోలీసులు ఎల్లవేళలా అండగా ఉంటారన్నారు. తెలంగాణ – ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలో ప్రజలు ఎవ్వరూ కూడా భయభ్రాంతులకు, బెదిరింపులకు గురై మావోయిస్టు పార్టీ నిర్వహిస్తున్న బలవంతపు మీటింగ్‌లకు వెళ్లరాదని, పోలీసులు మీకు ఎల్లప్పుడు మీ రక్షణ నిమిత్తం అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

# ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ తప్పక కలిగి ఉండాలి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

వాహనాలు నడిపే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇది మన ప్రాథమిక బాధ్యత అని వక్తలు అన్నారు. ఖమ్మం నియోజకవర్గ ప్రజల కోసం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేపట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతుందని వారు అన్నారు. వీడీఓస్ క్యాంపు కార్యాలయంలో చేపట్టిన ఉచిత ఎల్ఎల్ఆర్‌లను మంత్రి అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఎల్ఎల్ఆర్‌లను మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్టీఓ కిషన్‌రావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్‌కుమార్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే బాధ్యత మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పెద్ద మనసు చేసుకుని తీసుకున్నారని అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో దాదాపు 10 వేల మందికి ఉచితంగా పువ్వాడ ఫౌండేషన్ ద్వాఆర లైసెన్స్‌లు ఇవ్వడానికి సంకల్పించారని వివరించారు. అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులు తేవడంలో మంత్రి పువ్వాడ కృషి అద్భుతం అని, నిత్యం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటు పడే వ్యక్తి మన పువ్వాడ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దోరేపల్లి శ్వేత, దండా జ్యోతిరెడ్డి, ఎస్‌కే.మక్బూల్, నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, తోట వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణసంఘం ఈసీ సభ్యుడిగా డీ.రాఘవశర్మ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బ్రాహ్మణసంఘం కార్యవర్గ సభ్యుడిగా దుమ్ముగూడెం మం డలంలోని శ్రీసంఘమేశ్వర శివాలయం సీతారాంపురం అర్చకుడు పీ.రాఘవశర్మను బుధవారం ఎంపిక చేశారు. జిల్లా బ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో దేవాలయ సమస్యలపై చర్చ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బ్రాహ్మణసంఘం కార్యవర్గ ఎంపికలో రాఘవ శర్మను ఎంపిక చేసి ప్రశంసాపత్రాన్ని అందించారు.

# చందాలు వేసుకొని అంత్యక్రియలు



చెన్నారావుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త

చందాలు వేసుకొని అంత్యక్రియలు పూర్తి చేసిన సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన రావుల వీరస్వామి(60) కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురయ్యాడన్నారు. ఆరోగ్యం విషమించి బుదవారం సాయంత్రం మృతిచెందాడన్నారు. మృతుని కుటుంబానికి కనీసం సొంత ఇల్లు లేక కడు పేదరికంలో ఉండిపోయారు. దీంతో అంత్యక్రియలు కూడా నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో పులుచేరు రాజేందర్ ఆధ్వర్యంలో వాట్సప్ ద్వారా గ్రామంలో చందాలు సేకరించారు. ఇందుకు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, యువకులు తమకు తోచిన విధంగా సహకరించారు. పోగు చేసిన రూ.20100 గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్‌ల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అందించి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్యగోపాల్‌నాయక్, బోనగిరి స్వామి, ముత్యం యాకయ్య, బాదావత్ బాలు, షేక్ ఖయాజ్, తూటి సారయ్య, పెద్దమ్మల సారయ్య, బిక్షపతి, రాజు, హరికృష్ణ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బిజెపి నాయకుడు మృతి



చెన్నారావుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త

అనారోగ్యంతో బిజెపి నాయకుడు మృతి చెందిన సంఘటన కట్టయ్యపల్లిలో నెలకొంది. గ్రామానికి చెందిన గోల్కొండ శ్రీనివాస్(52) అనే వ్యక్తి కొంత కాలం నుండి తీవ్ర అనారోగ్యంతో బాదపడుతున్నాడని స్థానికులు తెలిపారు. బుదవారం ఉదయం ఆరోగ్యం వహించి అస్వస్థతో మృతిచెందాడన్నారు. మృతునికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా శ్రీనివాస్ గతంలో బిజెపి, బెజెవైఎం మండల అధ్యక్షుడిగా పనిచేశాడన్నారు. అనంతరం ఆరోగ్యం బాగా లేకపోవడంతో మంచానికే పరిమితం అయ్యాడన్నారు. కాగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి చెన్నారావుపేటకు చేరుకొని శ్రీనివాస్ మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, దామెరుప్పుల శేఖర్ తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత



దుగ్గొండి, ఆగస్టు 2, ప్రభాతవార్త

మండలంలోని బొబ్బిరోనిపల్లి గ్రామానికి చెందిన ముట్టే ఐలయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో మొట్టే వసంతకు సీఎం రిలీఫ్‌ఫండ్ రూ. 125,000 అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శంకేసి శోభ కమలాకర్, ఉపసర్పంచ్ కొలిపాక రజిత, గ్రామ పార్టీ అధ్యక్షుడు స్వామి, ఎర్ర నాగరాజు, రాజిరెడ్డి, కొనకటి లింగమూర్తి, కోడూరి రాజేందర్, డా.రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అంఖితభావంతో పనిచేయాలి



నల్లబెల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు అంఖిత భావంతో పనిచేస్తే ఆశించిన ఫలితాలను సాధిస్తామని స్కూల్ కాంప్లెక్స్ సెంటర్ ఇంచార్జి ఏ.రామస్వామి, ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బుదవారం తొలిమెట్టు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం చేపట్టారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం బుదవారం నుండి ఈ నెల 8 వరకు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడంతో పాటు విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకుండా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. అంఖిత భావంతో ఉపాధ్యాయులు పనిచేస్తే ఆశించిన ఫలితాల సాధించగలుగుతామన్నారు. విద్యావిధానాన్ని, బోధనలోని మార్పులను ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనగా ఆర్‌పిలుగా ఏ రాము, రాజిరెడ్డిలు శిక్షణ కొనసాగించారు.

## పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించాలి



నెక్కొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలను నాటడమే కాకుండా పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని ఈస్ట్‌జోన్ డీసీపీ పీ.రవీందర్ అన్నారు. బుదవారం నెక్కొండ మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీస్టేషన్ ఆవరణంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యరహిత సమాజాన్ని నిర్మూలించి ప్రకృతి అందాలను భవిష్యత్ తరాలకు అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ హథిరామ్, ఎస్ఐ జానీపాషా తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



తాడ్వాయి ప్రభాతవార్త:

మండలంలోని కాటాపురం గ్రామానికి చెందిన ఇల్లెందుల రవి ఇటీవల హార్ట్ ఎటాక్‌తో చనిపోవడం జరిగింది. ఆయన కుటుంబాన్ని, కాటాపూర్ భవన నిర్మాణ కార్మికుల సంఘం పరామర్శించడం జరిగింది. బుధవారం ఆయన దశదిన కర్మకు రూ.7వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మానస ఐరన్ షాప్ పల్నాటి సత్యం 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నామని సారయ్య, చిట్టినేని శ్రీనివాస్, నామని శంకర్, పర్వతాల కృష్ణ, కనుమల్ల శ్రీను, కాట నర్సింగరావు, ఎట్టి నరేష్, పల్నాటి కృష్ణ, మబ్బు నరేష్, బైరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి మరణం బాధాకరం: జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి



తాడ్వాయి ప్రభాతవార్త:

మండలంలోని కాలుపల్లి గ్రామానికి చెందిన కొప్పుల దళిత్ అనారోగ్య కారణాల వల్ల మృతి చెందగా ములుగు జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని, అతిచిన్న వయసులో యువకుడు మృతి చెందడం బాధాకరమని అన్నారు. మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొంది వాణిశ్రీ, తాడ్వాయి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దండగుల మల్లయ్య, సర్పంచ్లు గడ్డం అరుణ, చిన్నక్క, శివరాజ్ గొంది శ్రీధర్, ఎంపీటీసీ కుక్కల శ్రీను, రైతు సమన్వయ సమితి సమన్వయ కర్త గోపనబోయిన కొమురయ్య, గ్రామకమిటీ అధ్యక్షులు పీరిల నరేష్, కడివేండి సత్యం, కొప్పుల బాబురావు, పీరిల సెలమయ్య, గజ్జెల మహెష్, పాల్గొన్నారు.

## దెబ్బతిన్న వంతెన ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్



గోవిందరావుపేట ప్రభాతవార్త :

మండలంలోని రాఘవపట్నం పంచాయితీ పరిధిలో ఉన్న వరదల వల్ల దెబ్బతిన్న వంతెనను సమీఎ ప్రాంతాలను బుధవారం ములుగుజిల్లా కలెక్టర్ పరిశీలించారు.స్థానిక ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, తహసిల్దార్ అల్లం రాజకుమార్‌లను వివరాలను అడిగి తెలుసుకున్నారు.వీలైనంతా త్వరగా రహదారి మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారని స్థానికులు అన్నారు. రాఘవపట్నం గ్రామం నుండి మేడారం వెళ్లే రహదారికి కలిసే మార్గం మధ్యలో వంతెన ప్రాంతలంలో లోతైన గొయ్యి ఏర్పడింది. ఆ ప్రాంతంలో అనేక ఎకరాలు ఇసుక మేటలు పెట్టాయని గ్రామస్తులు అధికారులకు వివరించారు.

# నేరాలు-దారుణాలు



## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



నల్లబెల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త

తనకు పెళ్లి సంబందాలు రావడం లేదని మనస్థాపంతో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నారక్కపేటగ్రామంలో బుదవారం చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన మామిడి జనార్ధన్ కుమారుడు రాకేష్(25) డిగ్రీ పూర్తిచేసి పేయింటింగ్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో తనకు పెళ్లి సంబందాలు రావడం లేదని మనస్థాపం చెంది మంగళవారం సాయంత్రం సుమారు ఆరు గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగి బయటికి వచ్చి పక్కింట్లో ఉన్న జన్ను విజయ్ అనే వ్యక్తిని పిలువడంతో ఈ సంఘటనను గమణించిన విజయ్, మృతుడు రాకేష్ తమ్ముడు నరేష్‌లు వెంటనే ఎంజిఎం ఆసుపత్రికి తరళించి చికిత్స చేయించారు. అప్పటికే విషమించడంతో బుదవారం ఉదయం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృతుడి తండ్రి జనార్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.నగేష్ పేర్కొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చి ఓట్లు అడగాలి

**- చిట్యాల తిరుపతిరెడ్డి**



నల్లబెల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త

గత రెండు ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చి ప్రజలను ఓట్లు అడుగాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. బుదవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మిర్చి నార్లు, పత్తి, మొక్కజొన్న పంటలు జాలువారి అన్నదాతలు నష్టపోయిన ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఓ పక్క వ్యవసాయ భూముల్లో ఇసుక మేటలు గుట్టల లాగా పేరుకుపోయి అన్నదాతల రోదనలు ఆకాశాన్ని అంటుతుంటే ముఖ్యమంత్రి కేసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గుచేటన్నారు. దెబ్బతిన్న పంటలకు ఎలాంటి శరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని కేటాయించి రైతులకు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలు వస్తే తప్పా ప్రజలు గుర్తుకు రాని ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల వేళ జిమ్మిక్కులు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని ఆయన దుయ్యబట్టారు. జరిగే విధంగా ప్రభుత్వం ప్రజాప్రతినిదులు పనిచేయాలని లేని పక్షంలో రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్నదాతలను ఆదుకోవాలని ఏకకాలంలో రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి కేసిఆర్ తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్‌గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, చరణ్‌సింగ్, మండల కార్యదర్శి పెంతల కొమురారెడ్డి, నాయకులు ఉపేందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, పోషాలు, రమేష్, రఫి, రఘు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు రేవూరి సంఘీభావం



దుగ్గొండి, ఆగస్టు 2, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికుల 28వ రోజు సమ్మెలో మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని, చనిపోయిన కార్మికులకు 10లక్షల బీమా ఇవ్వాలని, కనీస వేతనాలు అమలుచేయడంతో పాటు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షులు గాదం రాజాలు, ప్రధాన కార్యదర్శి పొన్నం రమేష్, సహాయ కార్యదర్శి లోన తిరుపతి, గంగాడి అశోక్‌రెడ్డి, బూర సాంబయ్య, చంద్రమౌళి, మామునూరి యాకయ్య, బిడుదుల రమేష్, మంజుల, స్వరూప, కోమల, బాబుమియా, నితిన్, బోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఎంపీపీ అవిశ్వాసానికి వీడిన ఉత్కంఠ

**-వీగిన మహదేవపూర్ ఎంపీపీ రాణిబాయి అవిశ్వాసం -చాకచక్యంగా వ్యవహరించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు -మహదేవపూర్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు -శ్రీపాద విగ్రహానికి పూలమాలు వేసిన ఎంపీపీ**




**మహదేవపూర్(కాటారం), ఆగష్టు 2, ప్రభాతవార్త**

మహదేవపూర్ ఎంపీపీ బన్సోడ రాణిబాయిపై ప్రతిపాధించిన అవిశ్వాస తీర్మాణ ఉత్కంఠకు తెరవీడింది. జూలై 6వ తేదీన మహదేవపూర్ ఎంపీపీపై అవిశ్వాసానికి సొంత బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎంపీటీసీలు, ముగ్గురు ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మాణానికి తెరలేపడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో మహదేవపూర్ వైస్ ఎంపీపీగా ఉన్న సల్ల రమాదేవి ఆధ్వర్యంలో క్యాంపు రాజకీయం కొనసాగించగా అందులో నలుగురు బీఆర్ఎస్ ఎంపీటీసీలతో పాటు ఒక కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ ఉండడం గమనార్హం. ఈ క్రమంలో రంగంలోకి దిగిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆయన ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ విప్ జారీ చేయగా క్యాంపులో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ వెనక్కి తగ్గడంతో అవిశ్వాస తీర్మాణానికి బ్రేక్ పడింది. దీంతో అవిశ్వాస తీర్మాణానికి బీఆర్ఎస్ క్యాంపులో ఉన్న ఎంపీటీసీల సంఖ్య నలుగురితో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎంపీటీసీలు ఉదయం 11 గంటలకు హాజరవ్వాల్సింది ఉండగా 12 గంటల వరకు హాజరుకాకపోవడంతో ఎంపీపీ బన్సోడ రాణిబాయిపై పెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్లు ఆర్డీవో రమాదేవి తెలిపారు.

**-కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు..**

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీపై సొంత పార్టీ ఎంపీటీసీలే అవిశ్వాసానికి తెరలేపడం జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. దీంతో ఎంపీపీ బన్సోడ రాణిబాయి కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న ప్రచారం జోరందుకుంది. అందుకు అనుకున్నట్లుగా ఎంపీపీపై పెట్టిన అవిశ్వాస తీర్మాణం వీగిపోయిందని ప్రకటించగానే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాకులు పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. అంతేకాకుండా మహదేవపూర్ ప్రధాన రహదారిపై ఉన్న శ్రీపాదరావు విగ్రహానికి ఎంపీపీ పూల మాల వేయడంతో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం దాదాపుగా ఖరారయినట్టే..!

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**-సిఎంకు పోస్టుకార్డులు పంపిన జర్నలిస్టులు**



**మల్హర్‌రావు, ఆగష్టు 2, ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో జర్నలిస్టులకు సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టియుడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్, ఏజేయు మండల అధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్‌లు డిమాండ్ చేశారు. డియూడబ్ల్యుజే జిల్లా కమిటీ ఆదేశాల మేరకు బుధవారం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, సిఎం కేసిఆర్‌కు పోస్టుకార్డులు పంపారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. తెలగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి అన్ని హామీలు అమలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం వెంటనే జీఓ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టియుడబ్ల్యుజే(ఐజేయు) ప్రధాన కార్యదర్శి శనిగల లక్ష్మణ్, ఇసి మెంబర్ చొప్పరి రాజు, మండల ఉపాధ్యక్షుడు బుర్ర సుశాకర్, రాగం కుమార్, రాజయ్య పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బాసట



**మల్హర్‌రావు, ఆగష్టు 2, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ఎస్సీకాలనీ చెందిన తుంగపల్లి బోయరాజు ఇటీవల మృతిచెందగా మృతుని కుటుంబ సభ్యులను తాడిచర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఎంపిటీసీ-1 రావుల కల్పన-మొగిలి బుధవారం పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదర్చారు. అధైర్య పడవద్దని ఎళ్లవేళలా అండగా ఉంటాయని భరోసా కల్పించి ఆర్థిక సహాయం చేశారు. ఈకార్యక్రమంలో కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్ బండి రాజయ్య, నాయకులు బొబ్బిలి రమేష్ గౌడ్, కేసారపు రాజయ్య, బూడిద మల్లేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## అధైర్యపడొద్దు..అండగా ఉంటా...

## వరద ప్రభావంతో అపరిశుభ్రంగా ఉన్న గ్రామాలను పరిశుభ్రంగా మార్చాలి

**పరకాల, ఆగస్టు 2, ప్రభాతవార్త**



వరద ప్రభావంతో అపరిశుభ్రంగా ఉన్న గ్రామాలను పరిశుభ్రంగా మార్చాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుదవారం ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నందున ప్రైవేటు కార్మికులను పెట్టుకొని పరిశుద్ధ్య పనులను చేయించాలని గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులను ఆదేశించారు. పది రోజుల పాటు కురిసిన వర్షాలకు జరిగిన పంట నష్టం ఆస్తి నష్టం తెగిన చెరువులను సేకరించి ప్రతిపాదనలు పంపించాలన్నారు. గ్రామాల్లో వ్యాధులు విజృంభించకుండా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, ఎంపిడివో అనిత, జడ్పిటిసి చిలువేరు మొగిళి, పిఎసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, తహసీల్దార్ జగనోన్మన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్మికుల జీవితాల్లో వెలుగు నింపిన సీఎం కేసిఆర్

**పరకాల, ఆగస్టు 2, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ఆర్టీసి కార్మికుల జీవితాల్లో సీఎం కేసిఆర్ వెలుగులు నింపారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. తెలంగాణ క్యాబినెట్ రాష్ట్ర ఆర్టీసి కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ కీలక నిర్ణయం తీసుకోవడానికి హర్షిస్తూ పరకాల ఆర్టీసి బస్టాండ్‌లో ఆర్టీసీ కార్మికులు బుదవారం సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై ఆర్టీసి కార్మికులతో కలిసి సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టిఎస్ఆర్టీసిని కాపాడుకోవాలని ప్రజా రవాణాను విస్తృత పరిచి మరింత పటిష్టంగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి కార్మికులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమ శిక్షణ తరగతులు

**పర్వతగిరి, ఆగస్టు 2, ప్రభావార్త**

ఉపాధ్యాయుల బోధన పద్దతులను మెరుగుపరచడానికి తొలిమెట్టు శిక్షణ తరగతులు ఎంతగానో తీద్పడుతాయని పర్వతగిరి మండల నోటల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి అన్నారు. పర్వతగిరి మండలంలోని ప్రాతమిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయులు అందరికీ 6 రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహించబడుతాయని తెలిపారు. జెడ్పిఎస్ఎస్ పర్వతగిరి పాఠశాలల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎండి జలల్, డిఆర్‌పిలు రామ్మోహన్, అశోక్, రిసోర్స్ పర్సన్ టి.చైతన్య, డి.కిషోర్, అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ఎమ్మార్సి సిబ్బంది నాగినేని శిల్ప, గారే జయరాజ్, సారయ్య పాల్గొన్నారు.

## కాటారం ఎస్సైకి ఎమ్మార్పిఎస్ నాయకుల సన్మానం



**కాటారం, ఆగష్టు 2, ప్రభాతవార్త**

ఇటీవల కాటారం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మ్యాక అభినవ్‌ని కాటారం ఎమ్మార్పిఎస్ మండలాధ్యక్షుడు మంతెన చిరంజీవి ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సైకి పూల బొకేని అందించి శాలువాలతో సత్కరించారు. కాటారం మండలంలో నెలకొన్న సమస్యలు చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఎస్సైని కోరారు. కార్యకమ్రంలో ఎమ్మార్పిఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల మహేశ్, గౌరవాధ్యక్షుడు చిట్యాల చంద్రయ్య, సీనియర్ నాయకులు బొడ్డు ఆశయ్య, వావిళ్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఎస్ఐలను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**కాటారం, ఆగష్టు 2, ప్రభాతవార్త**

కాటారం పోలీస్ స్టేషన్‌కు ఇటీవల ఎస్ఐలుగా బాధ్యతలు చేపట్టిన ఎం.అభినవ్, కె.ప్రసాద్‌లను బుధవారం కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వొన్న వంశవర్ధన్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, చిదినేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డు మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, మహాముత్తారం మాజీ జడ్పీటీసీ మడిపెల్లి సమ్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ కాంటాక్టు అధ్యాపకుల పాదయాత్రను జయప్రదం చేయండి

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 2 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి రేపటి నుంచి ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుందని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ అన్నారు. బుధవారం కేయూలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో సీఎం కేసీఆర్ యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేస్తామన్నారు. కాబట్టి ఆ మాటను నిలబెట్టుకోవాలని చెప్పి డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ అన్నారు. ఈ పాదయాత్ర సిద్దిపేట జిల్లా సీఎం కేసీఆర్ నియోజకవర్గం హరీష్‌రావు నియోజకవర్గం నంగునూరు మండలం కోనాయిపల్లి వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ కన్వీనర్ రాజేష్ ఖన్నా, జేఏసీ కోచైర్మన్ జరుపుల చందులాల్, ఆర్‌డి.ప్రసాద్, డా.విజయ్‌కుమార్, శశిధర్, డా.చీకటి శ్రీనివాస్, డా.మధుకర్‌రావు, డా.భిక్షపతి, డా.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

**-వరద బాధితులకు నిత్యావసరాలు మందుల పంపిణీ**

**-రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్**

ప్రభాతవార్త-హన్మకొండ:

రెడ్ క్రాస్ సేవలు అభినందనీయమనీ రాష్ట్ర గవర్నర్ రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షురాలు తమిళిసై సౌందర్య రాజన్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లాలో వర్షాలతో ముంపుకు గురైన వరద బాధితులను పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు కావాల్సిన మందులు పంపీణీ చేసి వారిని ఉద్దేశించి మాట్లాడారు. హనుమకొండ నగర కేంద్రమైన జవహర్ నగర్ ప్రాంతంలో అధిక ప్రాంతం ముంపుకు గురై, ఇక్కడి బ్రిడ్జి బాగా దెబ్బతిన్నట్టు ఆమె తెలిపారు. బ్రిడ్జి పనులు వెంటనే మరమ్మత్తు చేపట్టి నీరు సాఫీగా వెళ్లిపోవడానికి అధికారులు చొరవ తీసుకుని సహకరించాలని కోరారు. గతంలో పలుమార్లు స్థానికులు ప్రభుత్వ అధికారులకు విన్నవించినప్పటికీ సమస్య ఇదేవిధంగా ఉండడం ఆమె తప్పు పట్టారు. సమస్య పరిష్కారాలు దీర్ఘకాలంగా ఉండాలని, అవి శాశ్వత పరిష్కారం కావాలని ఆమె కోరారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని వరదల విషయం తాను సోషల్



మీడియా ద్వారా వీడియోలను చూసి వెంటనే రెడ్ క్రాస్ సిబ్బందికి సమాచారం చేరవేసి బాధితులను వెంటనే ఆదుకోవాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు. తదుపరి రెడ్ క్రాస్ సభ్యులు స్పందించి రాష్ట్రంలో వరద బాధుతులను ఆదుకోవడం ఆమె అభినందించారు. ముంపు ప్రాంతాలను సెంట్రల్ టీమ్ పర్యవేక్షించడం నష్టాన్ని అంచనా వేయడం జరిగిందని దానికి పరిష్కారం జరుగుతుందని ఆమె తెలిపారు.




## వరద బాధితుల కోసం సిపిఐ విరాళాల సేకరణ

**– సిపిఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

ప్రభాతవార్త- హన్మకొండ:



మోరంచపల్లి, కొండాయి ముంపు గ్రామ వరద బాధితులను ఆదుకోవాలని బుధవారం హనుమకొండ చౌరస్తాలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల స్వచ్ఛందంగా ఆర్థికంగా, వస్తూరూపేణ విరివిగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి కోరారు. ఇటీవల భారీ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా ముంపు వల్ల జనజీవనం అస్తవ్యస్థంగా అయిందని దాదాపు 41మంది వరదల్లో కొట్టుకుపోయి చనిపోయారని, మోరాంచపల్లి, కొండాయిల్ గ్రామాలు పూర్తిగా మునిగిపోవడం వల్ల కోట్లాది రూపాయలు నష్టపోవడం జరిగిందని ఆరష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆర్థిఖంగా వెంటనే ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వం జాతీయ పిత్తుగా ప్రకటించి 5వేల కోట్ల రూపాయలు ఈ రాష్ట్రానికి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి డిమాండ్ చేశారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ఆర్థికంగా, వస్తురూపకంగా, అన్ని విధాల బాధితులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు మాలోతు శంకర్‌నాయక్, రొంటాల దేవా, మంచాల రమాదేవి, జక్కు రాజుగౌడ్, రాసమల్ల కుమార్, లక్కవతి, లక్ష్మి, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**– సీఎం సహాయనిధి చెక్కులను పంపిణి చేసిన చీఫ్‌విప్**

ప్రభాతవార్త- హన్మకొండ:



నిరుపేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం అండగా నిలుస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా బుదవారం అనారోగ్య బాదితులకి సిఎం సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ నిరుపేదలు ఆర్థికంగా ఆదుకోవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసిఆర్ సహాయనిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. 31మంది లబ్ధి దారులకు 24,38,500 రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పరకాల, ఆగస్టు 2, ప్రభాతవార్త

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పురపాలక సంఘం 2వ వార్డు కౌన్సిలర్ ఒంటేరు చిన్న సారయ్య కోరారు. బుధవారం వార్డులో జరుగుతున్న మురుగునీరు తొలగింపు తదితర పరిశుద్ధ్య పనుల కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల ముదిరే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు ఎంతో అప్రమత్తతో వ్యవహరించాలని ఎవరికి వారు స్వయం పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. ఇంటింటికి తిరిగి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలు ప్రభలకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్



పర్వతగిరి, ఆగస్టు 2, ప్రభాతవార్త

పర్వతగిరి మండల కేంద్రంలోని స్థానిక పశు వైద్యశాలలో బుధవారం పశువులకు గాలికుంటు టీకాలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరావు పాల్గొన్నారు. డాక్టర్ నరేష్ అధ్యక్షతన పశువులకు గాలికుంటు టీకాలు(3 నెలలు పై బడిన గో జాతి గేదే జాతి పశువులకు) మరియు నట్టల నివారణ మందు పంపీణీ కార్యక్రమం సర్పంచ్ మాలతి సోమేశ్వర రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మాడుగుల రాజు, బోట్ల మహేంద్ర, జేవిఓ అమరావతి, వెటర్నరీ సిబ్బంది లక్ష్మణ్, కుమార్, వెంకన్న, ఉపేందర్, సుల్తాను, పాడి రైతులు జూలపల్లి దేవేందర్ రావు, సుధాకర్, బోట్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలిక ఉన్నత చదవులకు ఆపన్నహస్తం

రాయపర్తి, ఆగస్టు 2, ప్రభాతవార్త



మండలంలోని పెరికేడు గ్రామానికి చెందిన కొండ సంపత్, లక్ష్మి దంపతుల కూతురైన హసిని ఉన్నత చదవుల కోసం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రాజేందర్‌రెడ్డి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. హాసిని తల్లి లక్ష్మి మృతిచెందగా ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని హామి ఇచ్చారు. కాగా గత వారంలో భారీ వర్షాల నేపథ్యంలో రాయపర్తి మండలంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యానాయక్, నియోజకవర్గ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీనునాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, యూత్ అధ్యక్షులు మహమ్మద్ అలీ, మైనార్టీ ప్రెసిడెంట్ ఆఫ్రోజ్, మహిళా అధ్యక్షురాలు మునిత, సీనియర్ నాయకులు గారే బిక్షపతి, కృష్ణారెడ్డి, చిర్ర ఎల్లయ్య, మహేందర్‌రెడ్డి, భగవాన్, సీనియర్ నాయకులు, బిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు అంకితం కావాలి

**-కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్**

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 2 ప్రభాతవార్త :




సోషల్ వర్కర్లు సమాజాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని కేయూ వీసీ ప్రొ.తాటికొండ రమేష్ అన్నారు. బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని సోషియాలజి, సోషల్ వర్క్ విభాగంలో నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతు మారుతున్న సామాజిక పరిస్థితుల్లో సమాజంలో జరుగుతున్న మార్పులను అధ్యయనం చేయగలుగుతారని అన్నారు. సమాజాన్ని నిత్యం అధ్యయనం చేస్తూ అనుకున్న రంగాలలో పురోగమించాలని అభిలాషించారు. పుస్తక పఠనం ద్వారానే జ్ఞానాన్ని పెంపొందించుకోగలుగుతామని అన్నారు. సమావేశంలో ప్రిన్సిపల్ ప్రొ.బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.జి.హనుమంతు, విభాగ అధిపతి డాక్టర్ కె.ఐలయ్య, ప్రొ.టి.శ్రీనివాస్, అధ్యాపకులు డా.కె.సుభాష్, జాస్మిన్, రజిత, ఎం.అనిల్, డా.కె.వాసు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## "మందు" దుకాణాలకు "ముందస్తు" టెండర్!

**- పథకాలకు పైసలు ల్లేకనే?!**

పరకాల- ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపులు లైసెన్స్‌ల ముగియక ముందే టెండర్ దరఖాస్తులకు పిలుపునిచ్చింది. ఈ నెల 4 నుంచి మద్యం షాపులు కావాల్సిన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించింది. ఇదంతా ప్రభుత్వం ఎడా పెడా ప్రకటిస్తున్న పథకాలకు పైసలు ల్లేకనే అనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నవంబర్ మాసం వరకు పరిమితి ఉన్నప్పటికి ముందస్తుగా టెండర్ ప్రకటించడం పట్ల పరకాల ప్రాంతంలోని 9 మద్యం షాపుల యాజమానులు గగ్గోలు పెడుతున్నారు. అలాగే దరఖాస్తు సమర్పించే రుసుము కూడా రూ.2లక్షల నుంచి అదనంగా వసూలు చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు విశదమవుతోందని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే లైసెన్స్ ఫీజుల భారం పెంచడంతో పాటు పర్మిట్ రూముల కోసం అదనంగా లైసెన్స్‌ల పేరా రుసుం వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రానున్నదనే ప్రభుత్వం ఖజానా నింపుకోవడానికి మద్యం షాపుల టెండర్‌కు పిలుపునిచ్చిందని ఆయా వైన్ షాపుల యజమానులు సతమతమవుతున్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో డబ్బుల సర్దుబాటు ఎలా అనే సందిగ్ధంలో ఆయా మద్యం వ్యాపారులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇదిలా ఉండగా బ్రిడి షాపుల కేటాయింపులో రిజర్వేషన్లను అమలు చేయనుండడంతో ప్రస్తుతం నిర్వాహకులకు ఇంత వరకు తాము కొనసాగించే షాపు ఏ కేటగిరి వర్తించనుందోననే బెంగ పట్టుకుంది. ఈ క్రమంలో తమ షాపును దక్కించుకోవడానికి ముందస్తుగా ఆయా రిజర్వేషన్‌ల కేటగిరికి చెందిన వారినీ ప్రసన్నం చేసుకోనున్నట్లు సమాచారం.

## నారాయణా... నీ బోత్తల్ నాలా ఏదీ?

**– అది లేక పరకాల జలమయం!**

**– కమీషనర్‌కు కౌన్సిలర్‌కు ఫిర్యాదు**

పరకాల, ఆగస్టు 2, ప్రభాతవార్త



పరకాల పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డు కౌన్సిలర్ పరిధిలో గల భూపాలపల్లి రహదారి అది. పరకాల పెద్ద చెరువు నుంచి నారాయణ బొత్తల్ అనే తాటివనం నుంచి ప్రవహించే పరకాల అని నారాయణ బొత్తల్ కాల్వ అని సాధారణంగా పిలిచేవారు. ప్రస్తుతం ఆనాలా కొడుకు పూడుకుపోవడంతో పరకాల ప్రాంతమంతా జలమయం అవుతుందని మున్సిపల్ నాల్గవ వార్డు కౌన్సిలర్ దేవునూరి రామకృష్ణ మేఘనాథ్ తెలిపారు. ఈ మేరకు స్థానిక కమీషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆ నారాయణ బొత్తల్ నాలా పూడుకుపోవడం వల్ల పలు కాలనీలో జలమయం అవుతున్నాయని అన్నారు. పట్టణంలోని దామర చెరువు మొత్తానికి కాలువ పనులు చేపట్టి ఏడాది గడుస్తున్న అసంపూర్తి పనులతో ఇటీవల కురిసిన వర్షాలతో శ్రీనివాస కాలనీ, మమతనగర్ కాలనీలో ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ఎప్పటికైనా దామెర చెరువు మత్తడి కాలువ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ఆ కాలనీవాసులను మబ్బు నుంచి కాపాడాలని కోరారు. భూపాలపల్లి రోడ్డులోని దుర్గమ్మ గుడి క్రాస్ నుంచి యంఆర్‌రెడ్డి గణపతి కాలేజీల ముందు నుంచి వెళ్లే నాలా పూడ్చడంతో నేడు అది చిన్నదిగా తయారైందన్నారు. అలాగే ఆంధ్రబ్యాంక్, వెల్లంపల్లిరోడ్డు, బీసీ కాలనీ తదితర ప్రాంతాలు వర్షకాలంలో ముంపునకు గురవుతున్నాయని తెలిపారు.

## మహిళలకు ప్రొసీడింగ్ కాపీ అందజేసిన ఎమ్మెల్యే అరూరి

పర్వతగిరి, ఆగస్టు 2, ప్రభాతవార్త



పర్వతగిరి మండలం కల్లేడ గ్రామంలో నూతనంగా నిర్మించబోయే మహిళ కమ్యూనిటీ భవన నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని మహిళలకు బిఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎర్రబెల్లి రాజేశ్వర రావు, సర్పంచ్ శోభ పరమేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వాగ్ధానాలు మరిచి కొత్తవి సృష్టించడంలో ఎమ్మెల్యే పెద్ది దిట్టా

**-డబుల్ బెడ్‌రూమ్‌ల జాడ ఏది**

**- మాజీ ఎమ్మెల్యే రేవూరి**

**నల్లబెల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త**

ఇచ్చిన వాగ్ధానాలను మరిచి కొత్తవి సృష్టించడంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దిట్టా అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రేవూరి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని హామి ఇచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్, బిఆర్ఎస్ నాయకులు ఇప్పటి వరకు ఏ ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించకపోవడం శోచనీయమని వాటి జాడ ఏదని ఆయన సూటి ప్రశ్న వేశారు. రాష్ట్ర ఏర్పాటే ప్రధాన లక్ష్యమని ఉద్యమించిన ఉద్యమకారులను విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల బ్రతుకులను ఆగం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమం పేరుతో బాగుపడింది ఎవరో చెప్పాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్దికి రేవూరి సూటి ప్రశ్న వేశారు. తాను చేసిన అభివృద్ధే తప్పా నియోజకవర్గంలో కొత్తగా ఏ అభివృద్ధి లేదని రాభోయే ఎన్నికల్లో సరైన నాయకున్ని ఎన్నుకొని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని మండల ప్రజలకు రేవూరి పిలుపునిచ్చారు. అబద్దాన్ని నిజమని నమ్మించి ప్రజలను మోసం చేయడంలో ముఖ్యమంత్రి కేసిఆర్‌కే గురువుగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎదిగాడన్నారు. ఉద్యమకారుల బ్రతుకులను ఆగం చేసి వారి బ్రతుకులతో ఆడుకున్న చరిత్ర పెద్ది సుదర్శన్‌రెడ్డిదని ఆయన ద్వజమెత్తారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లతో పాటు దళితబందు పదిలక్షలు వెంటనే అర్హుల ఖాతాలో జమ చేయాలని ఏ కాలంలో రైతులకు రుణమాఫీ చేయాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. ఒక్కసారి దొంతి మాధవరెడ్డికి పెద్ది



సుదర్శన్‌రెడ్డికి అవకాశం ఇచ్చిన ప్రజలు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధికి ప్రస్తుతం ఉన్న అభివృద్ధిని గమణించి ఆలోచించాలని ఆయన పేర్కొన్నారు. రాభోయే రోజల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అదికారంలోకి రావడం ఖాయమని ప్రధాని నరేంద్రమోడి, సుస్థిర ప్రభుత్వం సమర్ధ పాలనతో తెలంగాణను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ అండగా ఉండి ఉపాధి కల్పన చేస్తుందని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవణ నిర్మాణ కార్మికుడు మృతి

**చెన్నారావుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త**



భవణ నిర్మాకుడు కార్మికుడు మృతిచెందిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో బుదవారం నెలకొంది. గ్రామానికి చెందిన జట్టబోయిన పైడి రోజు మాదిరిగానే భవన నిర్మాణ పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటాడన్నారు. కాగా బుదవారం రాత్రి అనారోగ్యానికి గురి కావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతిచెందాడన్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మండల అధ్యక్షుడు బండి ఉపేందర్ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకొని ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గ్రామ సంఘం అద్యక్షులు ఇప్ప రమేష్, మండల కార్యదర్శి ఎండి.అమిరోద్దిన్, గ్రామ కార్యదర్శి బండి శివ, కోశాధికారి జట్టబోయిన శ్రీను, వీరేంద్రనాద్, విజేందర్, వినోద్, మహేష్, వీరస్వామి, కుమారస్వామి,ఉన్నారు.

## గురిజాలలో వైద్య శిబిరం

**చెన్నారావుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త**



చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గురిజాల గ్రామంలో బుదవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాది .కారిని సరోజ ఆధ్వర్యంలో రోగులను పరిశీలించి మందులను పంపిణి చేశారు. ప్రస్తుతం సీజనల్ వ్యాదులు ప్రభలుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదురైనా వెంటనే ఆసుపత్రులకు రావాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించు కోవాలన్నారు.

**నేడు నట్టల నివారణ మందు పంపిణి....**

నేడు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని వైద్యాధికారిణి తెలిపారు. 1 నుండి రెండు సంవత్సరాల వయసు ఉన్న పిల్లలు సగం మాత్ర, రెండు నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ పూర్తి మాత్ర వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్నందున దీనిని విజయవంతం చేయాలన్నారు. గ్రామ సర్పంచ్ గొడిశాల మమత, ఎంపిటిసి బండారు శ్రీలత, సబ్ యూనిట్ అధికారి నంద, వైద్య హెల్త్ సూపర్‌వైజర్ రామ్యేల్ సువార్త, సిబ్బంది వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఖానాపురం ఎస్ఐగా మాదవ్‌గౌడ్



**ఖానాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త**

ఖానాపురం ఎస్ఐగా బి.మాదవ్‌గౌడ్ బుదవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా విధులు నిర్వహించిన తిరుపతి మీల్స్ కాలనికి వెళ్లగా అతని స్థానంలో మాధవ్‌గౌడ్ బాధ్యతలు స్వీకరించారు.

## ఎస్ఐలను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

**ఖానాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త**



నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్‌గౌడ్‌ను కాంగ్రెస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. అనంతరం ఎస్ఐగా విదులు నిర్వహించి బదిలీపై వెళుతున్న ఎస్ఐ తిరుపతిని కాంగ్రెస్ శ్రేణులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, సాగర్‌రావు, ముస్తఫా, పల్నాటి శ్రీనుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి సిబ్బంది ఇబ్బందులను పాలకులు పట్టించుకోరా

**నల్లబెల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త**



గత 28 రోజులుగా పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొనసాగిస్తున్న సమ్మె బుదవారానికి 28వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎండి.యాకుబ్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సైతం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉండి పారిశుద్ద్య కార్యక్రమాలు చేపట్టిన సిబ్బందిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాదాకరమన్నారు. మల్టీపర్పస్ వర్కర్ల పేరుతో వెట్టిచాకిరి చేయించుకుంటున్న పాలకులు సిబ్బంది ఇబ్బందులను గుర్తించకపోవడం బాదాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించి మల్టీపర్పస్ వర్కర్ల విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేసి దుర్భర జీవితం అనుభవిస్తున్న పంచాయతీ సిబ్బంది కుటుంబాలను ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చక్రపాణి, లింగయ్య, సదానందం, వెంకటేశ్వర్లు, రాజు, సమ్మక్క, సూరమ్మ, రమేష్ పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడుతూ గ్రామపంచాయతీ కార్మికుల నిరసన

**నెక్కొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త**

నిరవధిక సమ్మె 28వ రోజుకు చేరిన సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు వినూత్నంగా బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల అద్యక్షులు భూక్య నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ నాయకులకు వెంటనే చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని లేదంటే 3న అసెంబ్లీని ముట్టడిస్తామన్నారు. కనీస వేతనం 19500 అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి సాయిలు, చిలుకపల్లి వీరస్వామి, వంగాల శ్రీనివాస్‌పాషా, గజ్జల శివరాజు, సంతోష్, రాధకృష్ణ, ప్రవీణ్, రవి, హరిష్, రామనర్సమ్మ, సవిత కళ, ఉపేంద్ర, ఏకలక్ష్మి, నాగమ్మ లచ్చమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్,బియస్‌పి పార్టీ నాయకులు



**నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త**

నర్సంపేట రూరల్ మండలం చంద్రయ్యపల్లె గ్రామం నుండి కాంగ్రెస్,బియస్‌పి పార్టీలకు చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరినారు.దర్గూరు ఎల్లస్వామి, కొడెపాక శంకర, కుక్కమూడి ఎల్లయ్య, ఒక్కమూడి స్వామి, కుక్కమూడి అంజీ, బరిగెల రాంబాబు, కొడెపాక రాము, కొడేపాక గణేష్, కొడేపాక శంకర్, కోడెపాక రాజు, కూడేపాక లక్ష్మణ్, బరిగల దశరథం, సౌరం సతీష్, గురుకుంట్ల శ్రీకాంత్, జన్ను రమేష్ తదితరులు చేరినారు.వీరిని పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసిన మండల పార్టీ అధ్యక్షులు నామా సత్యనారాయణ, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్, సర్పంచ్ బరిగల లావణ్య కిషోర్, పెద్ది తిరుపతి రెడ్డి, చంద్రయపల్లి తెలియజేశారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీలు చేపట్టాలి

**– డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.శ్రీనివాస్ రెడ్డి**

**నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త**



ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి ఎ.శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నర్సంపేట పట్టణంలోని మోడల్ పాఠశాలలో బుధవారం డివిజన్ స్థాయి డిటిఎఫ్ బాధ్యులు సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎ.శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత 5 ఏళ్లుగా బదిలీలు,పదోన్నతులు లేక దూర ప్రాంతాలలో పని చేసే వారు,సర్వీసు పరంగా ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.317 జీవో ఉత్తర్వుల ద్వారా జన్మించిన జిల్లాలో స్థానికతను కోల్పోయి ఇతర జిల్లాలో స్థానికతను కలిగి ఉద్యోగాలు చేయడం జరుగుతుందన్నారు.స్పౌజ్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల సమస్యలు తీర్చకపోవడం వలన భార్య భర్తలు వివిధ జిల్లాలో పని చేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు నెలల కొద్దీ చెల్లించడం లేదన్నారు.పీఅర్‌సీ గడువు జులై 31 ముగిసినప్పటికీ పీఅర్సీ కమిటీ వేయలేదన్నారు.వెంటనే కమిటీ నియామించి ఐఅర్ ప్రకటించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యాకయ్య, జిల్లా కారదర్శి కునమల్ల కొమ్మాలు, నర్సంపేట అధ్యక్షుడు ఎస్‌కె సర్దార్, ప్రదాన కార్యదర్శి పుజారి రవి, ఖానాపురం అధ్యక్షుడు కొర్ర రమేష్, ప్రదాన కార్యదర్శి మాలోతు జగన్, చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శి యాకయ్య, జిల్లా కౌన్సిలర్ కప్పల కొమరయ్య, సీనియర్ సభ్యులు సంతోష్ కుమార్, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విదుల్లో చేరిన నూతన సిఐలు

**నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త**





ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోలీస్ శాఖలో బదిలీల కార్యక్రమంలో భాగంగా నర్సంపేట డివిజన్‌కు ఇద్దరు కొత్త సిఐలు వచ్చి బుదవారం విధుల్లో చేరారు. టౌన్ సిఐగా సుంకరి రవికుమార్ విధుల్లో చేరిగా రూరల్ సిఐగా పుల్యాల కిషన్ విధుల్లో చేరారు. గతంలో ఇక్కడ టౌన్ సిఐగా పనిచేసిన పులి రమేష్‌గౌడ్ బిఆర్‌కు బదిలీ కాగా రూరల్ సిఐ సూర్యప్రకాష్ సిసిఎస్ పోలీస్‌స్టేషన్‌కు బదిలి అయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరు సిఐలు స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# ముంపు గ్రామాలలో పర్యటించిన ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క

## -మృతుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి -ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే సీతక్క



గోవిందరావుపేట ప్రభాతవార్త: గోవిందరావుపేట, తాడ్వాయి మండలాలల్లో పసర, నేతాజీ నగర్, ఫ్రూట్ ఫారం, ప్రాజెక్ట్ నగర్, వెంగలపూర్, కాల్వపల్లి, ఊరట్టం, మేడారం, గోనెపల్లి గ్రామాలలో ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క పర్యటించి, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన వరద బాధితులకు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్, అఖండ భారత యూత్ ఆర్గనైజేషన్, నిహారిక ఫౌండేషన్, హైదరాబాద్ ఐటీ ఉద్యోగుల సహాయ సహకారాలతో 500 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అలాగే తార్పలిన్ పరదాలు అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వరదల వలన ప్రాణాలు కోల్పోతుంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఫాంహౌస్ నందు ఉంటు కనీసం పట్టించుకోకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. అలాగే భారీ వర్షాలు ఉన్నాయని, వాతావరణ శాఖ వారు ముందుగా హెచ్చరించిన కూడా ముందస్తు చర్యలు చేపట్టకుండా ఇంత నష్టానికి పరోక్షముగా కారకులయ్యారని అన్నారు. ములుగు నియోజకవర్గంలో నేను స్వచ్ఛంద సేవ సంస్థల ద్వారా వరద బాధితులకు కనీస అవసరాలను తీరుస్తూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్న అని, కానీ మీరు మాత్రం కనీసంగా వరదల గురించి మాట్లాడకుండా ఉండడం విడ్డూరంగా ఉందని, వరదల్లో చిక్కుకుని మృతి చెందిన కుటుంబాలకు వెంటనే రూ.5 లక్షలు, ఇండ్లు కోల్పోయి సర్వస్వం కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి, వంట సామాగ్రి కొరకు రూ.లక్ష సహాయం, నీట మునిగిన ఇండ్లకు రూ.లక్ష సహాయం అందించాలని, అలాగే వదరల వల్ల పొలాల్లో ఇసుక మేటలు పెట్టి పంటలు దెబ్బతిన్నాయని, ఎకరానికి రూ.30వేలు తక్షణ సహాయం అందించానలి సీఎం కేసీఆర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా యూత్ అధ్యక్షులు బానోత్ రవి చందర్, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, తాడ్వాయి గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్‌రెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు యాశాడపు మల్లయ్య, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, జిల్లా నాయకులు అరెం లచ్చు పటేల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, అధికార ప్రతినిధి వంశీ కృష్ణ, ఎల్లావుల అశోక్, మట్టేవాడ తిరుపతి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వూసేనబోయిన రవి, తోలెం కృష్ణ, రాంబాబు, మాజీ సర్పంచ్ చింత రంగయ్య, పాక రాజేందర్, సిద్దబోయిన శ్రీనివాస్, పంగ శ్రీను, చెరుకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా పోలీస్ విపత్తు ప్రతిస్పందన టీంకి అభినందనలు వెల్లువ



ములుగు క్రైమ్ ప్రభాతవార్త, ఆగస్టు 2: ములుగు జిల్లాలో అనూహ్యంగా ఎన్నడు లేనంతగా ఒకే రోజులో భారీ వర్షం కురవడంతో జంపన్న వాగు ఉధృతంగా ప్రవాహించగా సమీపంలో గల గ్రామాలు లోతట్టు ప్రాతాలు ప్రమాదవశాత్తు కొట్టుకపోయి భారీ ప్రాణనష్టం, ఆస్థి నష్టం జరిగింది. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ, ఓఎస్డి, ములుగు జిల్లా విపత్తు ప్రతిష్పందన టీం, ఎన్‌డీఆర్ఎఫ్ టీంను అప్రమత్తం చేయగా సంఘటన స్థలానికి చేరుకొని వరదలలో చిక్కుకొని కొట్టుకుపోతున్న ప్రజలను సురక్షితంగా రక్షించి, పునరావాస కేంద్రాలకు తరలించి వారిలో మనోధైర్యం నింపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా విపత్తు ప్రతిస్పందన టీంను వర్షాకాలం అయినందున ముందస్తు చర్యలలో భాగంగా 20 మంది కానిస్టేబుల్స్, ఇద్దరు రిజర్వుడ్ ఇన్‌స్పెక్టర్స్‌తో కుడి ఉన్న బృందంను తయారు చేయడం జరిగిందని, వారు ఎటువంటి విపత్తునైనా ఎదురుకునేలా జీహెచ్ఎంసీ డిఆర్ఎఫ్ బృందంచే శిక్షణ ఇప్పించడం జరిగిందని అన్నారు. ఎటువంటి ప్రతికూల వాతావరణంలోనైనా కూడా పరిస్థితులను సమర్ధవంతంగా ఎదురుకొని పనిచేయగలిగే సామర్ధ్యం వారికి కలదని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో జంపన్న వాగు ఉధృత్తికి ప్రభావితం అయిన కొండాయి, మేడారం, బూర్గుపేట, ఎలిశెట్టిపల్లి, చలపాక, గుండెనా వాగు, గంటలకుంట, గుత్తికోయా గుడాలలో పలు రెస్క్యూ ఆపరేషన్స్‌లో పాల్గొని 55 మందిని వరదలలో చిక్కుకున్న వారిని రక్షించి, చనిపోయిన 13 మంది శవాలను గాలించి ఒడ్డుకు చేర్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలయం, రిజర్వుడ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్, రిజర్వుడ్ సబ్ ఇన్‌స్పెక్టర్ అశోక్, జిల్లా విపత్తు ప్రతిస్పందన బృందం పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఆర్ధిక సాధికారత సాధించాలి

గోవిందరావుపేట ప్రభాతవార్త:



సమాజంలో ప్రతి మహిళ ఆర్థిక సాధికారత సాధించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం మండలంఓలని ప్రాజెక్టు నగర్ గ్రామంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో 100 కుటుంబాల మహిళలకు, ఒక్క కుటుంబానికి 20 చొప్పున కోడి పిల్లలను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరై పంపిణీ చేసి స్థానిక మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయం చేస్తూనే గృహంలో కోడి పిల్లల పెంపకంతో కూడా ఆర్థిక ప్రగతిని సాధించవచ్చు అని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రాజెక్టు నగర్ గ్రామాన్ని పరిగణలోకి తీసుకొని జిల్లా మామునూర్ పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, జూనియర్ డాక్టర్లు ఈ నిర్ణయం తీసుకోవడం అందరూ హర్షించదగ్గ విషయమని అన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 20 కోడి పిల్లలకు దాన, నీరు పెట్టేందుకు అవసరమైన ఎక్విప్మెంట్స్ పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. జరిగిన ఉపద్రవాన్ని తలుచుకుంటూ కుంగిపోకుండా అంది వచ్చిన ఈ అవకాశాన్ని గ్రామస్తులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సనప సమ్మయ్య, యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ అమరేశ్వరి, డాక్టర్ హనుమంతరావు, స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, తహసిల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్‌లతోపాటు పశు వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు చీరలు, బట్టలు పంపిణీ చేసిన కోగిల మహేష్



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: అకాల వర్షాల వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఉద్దేశంతో బుధవారం ఎలిశెట్టిపల్లి గ్రామ పరిధిలోని 100 కుటుంబాలకు పునరావాస కేంద్రంలో ఉంటున్న కుటుంబాలకు ములుగు జిల్లా బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు కోగిల మహేష్, జిల్ల యువజన విభాగం ముఖ్యనాయకులు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు, నాయకులు కలిసి వారి కుటుంబాలను పరామర్శించి, మనోధైర్యం కల్పించి, 100 జతల బట్టలను వరద బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా కోగిల మహేష్ మాట్లాడుతూ.. వరద బాధిత కుటుంబాలకు ఎంతో కొంత సాయం అందించాలనే ఉద్దేశంతో బుధవారం యువజన విభాగం జిల్లా మిత్రులతో కలిసి ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. అలాగే దాతలు కూడా ముందుకు వచ్చి నష్టపోయిన ప్రాంతాలను ఆదుకొని వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు కాజా పాషా, జిల్లా యువజ విభాగం ప్రధాన కార్యదర్శి నాగ రమేష్, ములుగు నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేష్‌నాయక్, గోవిందు రాజకుమార్, నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు ద్యాగల సలేందర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కుఆమరు, మహేష్, ఎంపీటీసీ కోట నరసింహులు, యువజన విభాగం ఏటూరునాగారం మండల నాయకులు పర్వతాల రమేష్, మంగపేట మండల నాయకులు గుమ్మల వీరస్వామి, యువజన విభాగం నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన



ములుగు ప్రభాతవార్త : భారీ వర్షాలతో వరదలు ఉప్పొంగి లోతట్టు ప్రాంతాలు జలమయమై ఆస్తి నష్టం, ప్రాణం నష్టం జరిగింది. వరద ఉధృతిలో చిక్కి కొందరు ప్రాణాలు కోల్పోగా తాతాల్కి సాయంతో జిల్లా అధికారులు వారికి అండగా నిలిచారు. ములుగు జిల్లాలో క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని అంచాన వేయటానికి జిల్లాలో ఏడుగురు సభ్యుల కేంద్ర బృందం ఎన్‌డిఎంఏ జాయింట్ సెక్రెటరీ కునాల్ సత్యార్థి, డీప్యూటీ సెక్రటరీ అనిల్ గైరోల్, రీజినల్ ఆఫీసర్ కుష్వా, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి డైరెక్టర్ రమేష్‌కుమార్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ పూను స్వామి, హైదరాబాద్ ఎన్ఆర్ ఎస్సి డైరెక్టర్ శ్రీనివాసులు, పవర్ భవ్య పాండే ఇటీవలకురిసన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, దెబ్బతిన్న ఇళ్లు, రహదారులతో పాటు వివిధ శాఖలకు జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు పర్యటించారు. ఏడుగురు సభ్యుల అంతర్ మంత్రిత్వ శాఖ కేంద్ర బృందం రాష్ట్ర పరిపాలన ద్వారా జరిగిన నష్టాలు, సహాయక చర్యలను అక్కడికక్కడే సవివరంగా అంచనా వేయడానికి, వరదల నేపథ్యంలో అదనపు కేంద్ర సహాయాన్ని ఆమోదించడానికి తుది సిఫారసు చేయడానికి పర్యటిస్తున్నది. కేంద్ర బృందం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటన తదుపరి ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో వదరల కారణంగా దెబ్బతిన్న, నష్టపోయిన వివరాలను కేంద్ర బృందానికి వీడియో పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వివరించారు. జూలై 18 నుండి 28 వరకు 776.3 ఎంఎం 9 మండలాల్లో వర్షం కురిసిందని కేంద్ర బృందానికి కలెక్టర్ వివరించారు. జూలై 27న ఒకే రోజు కురిసిన వర్షానికి పెద్ద ఎత్తున జంపన్న వాగుకి వరదలు రావడం ఇదే తొలిసారి అని అన్నారు. జిల్లాలో వరి 3135 ఎకరాలు, పత్తి 3020, మిర్చి 124, హార్టికల్చర్ క్రాప్స్ 38, సాండ్ కాస్టింగ్ 1450 ఎకరాలు మత్తం 7766 ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. ఎన్‌డిఆర్ఎఫ్ రెస్క్యూ టీములు పని చేశాయని అన్నారు. ప్రైవేట్ బోట్లు, స్విమ్మర్‌లను అన్ని మండలాల్లో ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో అంచనాలకు మించి వర్షం కురిసింది అని అన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసారని కేంద్ర బృందానికి తెలిపారు.

## జిల్లా సేవా భారతి ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ.

**162 కుటుంబాలకు నీలిమా ఆకాష, చారి టబుల్ ట్రస్ట్ కేసముద్రం వారిచేత అందజేత**



గోవిందరావుపేట ప్రభాతవార్త : గోవిందరావుపేట మండలం లోని,పసర, అభ్యుదయ కాలనీ, ప్రాజెక్ట్ నగర్ గ్రామాలలో బుధవారం ఇటీవల సంభవించన వరద విపత్తుకు గురై సర్వస్వం కోల్పోయి, వరద బాధిత కుటుంబాలకు ములుగు జిల్లా సేవా భారతి ఆధ్వర్యంలో ఓలం జనార్ధన్ నీలిమా ఆకాష్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వోలం బుచ్చి లింగం సువర్ణ కేసముద్రం వారు సమకూర్చిన నిత్యావసర వస్తువుల కిట్లను ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతులు మీదుగా ప్రారంబించి వితరణ చేయడం జరిగింది. ఒక్కొటి రూ.1500ల విలువ కలిగిన, 14 రకాల నిత్యావసర వస్తువులతో కూడిన రెండు లక్షల 40 వేల విలువైన సామాగ్రి విలువ గల కిట్లను, వరద తాకిడికి గురై, దుర్భర స్థితిలో ఉన్న 162 వదర బాధిత కుటుంబాలకు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా సేవా భారతి సేవా ప్రముఖ చల్లగురుగుల మల్లయ్య, బాధ్యులు ముక్కు సుబ్బారెడ్డి, వోలం శ్రీనివాస్, మంచన మనోహర్, మాదూరి దినేష్, బొడ రమేష్, దామరాజు, సమ్మయ్య, కొత్త సుధాకర్‌రెడ్డి, అడిచర్ల తిరుపతి, బద్దం జనార్ధన్, మేడిపల్లి సత్యనారాయణ, గట్టు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు ఏజెన్సీలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న డీఈఓ

## ములుగు జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు తేవడం
## ఎలెక్, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలు అమలు చేయడం
## నిత్యం పాఠశాలలు పర్యవేక్షిస్తూ, విద్యార్థుల అభివృద్ధికి కృషి




**ములుగు, జూలై 2, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం రూపొందించిన లక్ష్యాలను ములుగు జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారి తూ.చా తప్పకుండా అమలు చేస్తూ విద్యావ్యవస్థను పటిష్టపరుస్తున్నాడు. ములుగు ఏజెన్సీ ప్రాంతంలో మెజార్టీగా ఆదివాసీ గిరిజనులు, బంజార గిరిజనులు, దళితులు నిరుపేదలు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడిన తరువాత నూతన జిల్లాలు ఏర్పాటు చేయడంలో భాగంగా ములుగు జిల్లా కొత్తగా ఏర్పడింది. జిల్లా ఏర్పాటు తరువాత జిల్లా విద్యాశాఖాధికారిగా జి. పాణిని నియమితులయ్యారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి జిల్లా కలెక్టర్ సూచనలతో జిల్లాలో విద్యావ్యవస్థను పటిష్టం చేయడంలో ఎంతగానో కృషి చేశారు. జిల్లాలో విద్యావ్యవస్థ కుంటుపడిందని, ఎలాగైన రాష్ట్రంలో ములుగును ముందు వరుసలో నిలుపాలని అప్పటి కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆదేశం మేరకు డీఈఓ అహర్నిశలు కృషిచేశారు. ములుగు జిల్లాలోని 9 మండలాలలోని అన్ని పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చి వారిని ప్రోత్సహించారు. ఈ నేపథ్యంలోసమగ్ర శిక్ష జిల్లా కో ఆర్డినేటర్లు, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, డిసిఈబి సెక్రటరీ, జిల్లాలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమన్వయంగా మెదులుతూ 2021-22 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ములుగు జిల్లాను రాష్ట్ర స్థాయిలో 5 వ స్థానంలో నిలిపారు. అలాగే 2022-23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 8వ స్థానం దక్కింది. అయితే గతంలో 5వ స్థానం సాధించిన విద్యార్థులే 2022-23 విద్యా సంత్సరంలో ఇంటర్మీడియ్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిశారు. ఈ విద్యా సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమంలో ములుగు జిల్లాలో 105 పాఠశాలలను ఎంపిక చేసి మౌళిక సదుపాయాలు కల్పించారు. డిజిటల్ విద్యా బోధన, కృత్యాధార బోధన, అభ్యాసం చేయడానికి వర్క్ బుక్స్, నోట్ బుక్స్ అందించడం, పాఠ్యపుస్తకాలు అందజేయడం, 2 జతల యూనిఫాంలు సకాలంలో అందించారు. అటు అడ్మినిస్ట్రేషన్, ఇటు పాఠశాలల సందర్శనలు చేయడం, ఎలెక్, ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాంలను పకడ్బందీగా అమలు చేస్తూ ఉపాధ్యాయుల్లో ఉత్సాహం నింపుతున్నారు. ప్రతి నెల పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు హాజరవుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాటుపడుతున్నారు. డీఈఓ విధుల్లో చేరినప్పటి నుండి బడిబాట కార్యక్రమంలో పాల్గొంటూ విద్యార్థుల నమోదు పెంచడంలో సక్సెస్ అయ్యాడు. జిల్లాలో వైజ్ఞానిక ప్రదర్శనలు చేపడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో పొందు పరిచిన ప్రతి అంశాన్ని పాఠశాలల్లో పక్కాగా అమలు చేయడం, కృత్యమేళాలు నిర్వహించడం, కృత్యాధార బోధన చేపడుతూ విద్యార్థుల్లో ఉపాధ్యాయుల ద్వారా అశించిన సామార్థ్యలు పెంపొందించారు. ఈ విద్యా సంవత్సరం కూడా ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమం చేపడుతూ ఉపాధ్యాయులకు మరింత చైతన్య పరుస్తున్నారు. కాగా ములుగు జిల్లాను రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చినందుకు గాను తొలిమెట్టు రెండవ విడత ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన డీఈఓను ఎంఈఓ శ్రీనివాసులు, డిసిఈబి సెక్రటరీ విజయమ్మల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటి కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి, వెంకటాపూర్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్ జనగాం బాబురావు, ఎంమ్మార్పీలు కృష్ణమోహన్, కొత్తపల్లి పోషన్న, కొండపర్తి సదయ్య, గుగులోతు రాందేవ్, ములుగు, వెంకటాపూర్ మండలాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పరమైన పరిహారం అందేలా ప్రత్యేక చర్యలు

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**భూపాలపల్లి రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:**
మోరంచపల్లి గ్రామానికి ప్రభుత్వ పరంగా పరిహారం అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మోరంచపల్లి గ్రామంలోని 320 మంది కుటుంబాలకు ఇంటికి రూ. 10వేల చెప్పున చెక్కులను జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రాతో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి వైఫరీత్యంతో జరిగిన నష్టాన్ని ఎవరూ కూడా ఊహించలేదన్నారు. నష్టంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వరదలపై కొంత మంది రాజకీయాలు చేయడం చూస్తుంటే సిగ్గు వేస్తుందన్నారు. రాజకీయాలనేది కేవలం ఎన్నికల వరకే ఉండాలని, ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతీ ఒక్కరికి అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వంతో పాటు జీఎంఆర్ఎం ట్రస్టు ద్వారా కూడా ప్రతీ ఇంటికి రూ. 4వేల సహాయాన్ని అందించామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ప్రభుత్వశాఖలో ఆర్టీసీ విలీనం హర్షణీయం



**మహబూబాబాద్, ఆగస్టు02, ప్రభాతవార్త**
తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వశాఖలో విలీనం చేయాలనే కెబినెట్ నిర్ణయం హర్షణీయం అని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఉద్యోగులతో కలసి సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నష్టాలు చవిచూసి ప్రైవేట్‌పరం అయ్యే స్థితిలోకి నెట్టవేయబడిన ఆర్టీసీని స్వరాష్ట్రంలో లాభాల పట్టించారన్నారు. సిఎం కేసీఆర్ తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూస్తున్నారని ప్రతి ఒక్కరికి ఎదోరకంగా ప్రభుత్వం నుండి లాభం జరుగుతుందన్నారు. గత పాలకులు ఎవరు చేయలేని పనులను సిఎం కేసీఆర్ కేవలం తొమ్మిదిన్నర సంవత్సరంలోనే చేసి చూపించారన్నారు. అనంతరం ఆర్టీసీ ఉద్యోగులకు స్విట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందు, డిపో మేనేజర్, ఆర్టీసీ కార్మికులు, బిఆర్ఎస్ నాయకులు గుగులోతు శ్రీరామ్‌నాయక్ పాల్గొన్నారు.

# పోలీస్‌సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత

**మహబూబాబాద్,ఆగస్టు02, ప్రభాతవార్త**
నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించవద్దని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. బుధవారం పోలీస్ అధికారుల సిబ్బంది యొక్క ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పి ప్రత్యేక చొరవతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహబూబాబాద్, కిమ్స్ హాస్పిటల్ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మహబూబాబాద్ వారి సౌజన్యంతో పట్టణంలోని ఎబి ఫంక్షన్‌హాల్‌లో మెగా వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్యశిభిరంలో అధికారులకు, సిబ్బందికి బ్లడ్, షుగర్ పరీక్షలు, ఈసిజి, 2డికో, బిఎమ్ఐ పరీక్షలు వైద్యులు నిర్వహించడంతోపాటు సలహాలుసూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. పోలీసులు రాత్రింబవళ్ల పనిచేయడంతో పాటు ప్రతిరోజు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, సిబ్బందికి మద్ధతుగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్‌క్యాంపులు మానసిక ఉల్లాసానికి క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వైద్యుల సలహాలను పాటించాలని సిబ్బందిని ఆదేశించారు.



ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగా వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్యసదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, 40సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేసుకొని మందులు వాడాలన్నారు. అనంతరం ఎస్పి వైద్యశిభిరంలో పాల్గొన్న వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, డిఎస్పి సత్యనారాయణ, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో చెన్నారావుపేట నుండే అత్యధిక మెజారిటీ ఖాయం

## కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే

**చెన్నారావుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త**
మరికొద్ది రోజుల్లో జరుగభోయే శాసన సభ ఎన్నికల్లో ఎన్నికల్లో చెన్నారావుపేట మండలం నుండి అత్యధిక మెజార్టీ సాధించడం ఖాయమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో బుదవారం బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు గెలుపొందిన నేతలతో సాధ్యం కాని అభివృద్ధి తన హయాంలోనే జరిగిందన్నారు. ఎస్సారెస్పీ కాల్వలు, రోడ్ల అభివృద్ధి ఎంతో వేగవంతంగా జరిగిందన్నారు. రెండు పంటలకు సరిపడా నీటిని అందించిన ఘనత బిర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. అలాగే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి పథకాలకు కట్టుబడి ఉందన్నారు. త్వరలోనే అర్హులైన వారందరికి గృహలక్ష్మి ద్వారా ఇండ్లు మంజూరి అవుతాయన్నారు. వీటితో పాటే వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. కేవలం నాలుగున్నర ఏండ్ల తన హయాంలో నియోజకవర్గం అభివృద్ధి వైపు ప్రయనిస్తుందన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కాగా పారిశుద్యాన్ని నిర్మూళించిచీ పర్యావరణాన్ని పెంపొందిస్తున్నామన్నారు. అన్ని గ్రామాల్లో చెరువు కుంటలు కళ కళ లాడుతున్నాయన్నారు. గతంలో గెలిచిన నేతలు కమీషన్ల కోసమే కకృత్తి పడ్డారన్నారు. తనకు వాటాలు అవసరం లేదని కేవలం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమన్నారు. నిరంతరం అభివృదిద్ధని కోరుకుంటున్నందున తననే పేటేంట్ హక్కులు ఉన్నాయన్నారు. కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా ఉండి పార్టీ పథకాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షాలకు గుణపాఠం చెప్పాలన్నారు. కార్యకర్తలు పార్టీకి కొండంత భలమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పిటిసి బానోతు పత్తినాయక్, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, రైతుబంధు జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, మాజీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, సొసైటి చైర్మన్లు సత్యనారాయణరెడ్డి, రవి, రామ్‌రెడ్డి, వీరారెడ్డి, అశోక్, గఫర్ పాల్గొన్నారు.



# నేడు నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ

**మహబూబాబాద్, ప్రభాతవార్త**
జిల్లాలో నేటి నుండి డివార్మింగ్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి బి.హరీష్‌రాజ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూలై 20న నిర్వహించాల్సిన డివార్మింగ్ మాత్రల పంపిణీ కార్యక్రమం భారీ వర్షాల మూలంగా వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. జాతీయ నులిపురుగల నివారణ కార్యక్రమంలో భాగంగా 1నుండి 19సంవత్సరాల వయస్సు గల 1,76,106పిల్లలకు డివార్మింగ్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళ శిశుసంక్షేమశాఖ, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధిశాఖ, మెప్మా, సంక్షేమ హాస్టల్స్ సంబందిత అధికారుల సహకారంతో అన్నిఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ మాత్రలను అక్కడే మింగించాలని ఇంటికి ఇవ్వకూడదన్నారు. ఈ మాత్రల వల్ల ఎటువంటి అపాయం గాని, సైడ్‌ఎఫెక్ట్స్‌గాని ఉండవన్నారు. 1,2సంవత్సరాల పిల్లలకు సంగం మాత్రలు పొడిచేసి ఇవ్వాలని, మిగిలిన వారికి మొత్తం మాత్ర వేయాలన్నారు. 3వ తేదీన వేసుకొని పిల్లలకు ఈ నెల 10వ తేదీన మాప్ ఆప్ రౌండ్‌లో వేయడం జరుగుతందని తెలిపారు.



# విశ్వరూప మహాసభకు సన్నద్ధం కావాలి

## మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ఇంచార్జ్ పల్లె ఉదయ్ మాదిగ

**వరంగల్ ఆగస్టు2 ప్రభాతవార్త:**
హైదరాబాద్‌లో నిర్వహించే మాదిన విశ్వరూప మహాసభకు సన్నద్ధం కావాలని మాదిగ ఫెడరేషన్ ఎంప్లాయిస్ వరంగల్ జిల్లా ఇంచార్జ్ పల్లె ఉదయ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఏనుమాములలోని ఉద్యోగులతో సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం గత 29 ఏళ్లుగా ఎమ్మార్పీఎసన్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు జిల్లా ఉద్యోగులు అండగా నిలవాలని కోరారు. ఆగస్టు రెండవ వారంలో మాదిగల విశ్వరూప మహాసభకు జిల్లాలోని ఉద్యోగులు సన్నద్ధం కావాలని కుటుంబ సమేతంగా తరలి విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ ఎం.ఈ.ఎఫ్ ప్రెసిడెంట్ మాసాని



భాస్కర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి దాసరపు లక్ష్మీనారాయణ మాదిగ, సూపర్వైజర్ ఇనుముల బాబు మాదిగ, రవీరాకుల స్వామి మాదిగ, చిర్ర యాకోబ్ మాదిగ, మామిడాల రవీందర్ మాదిగ, కొలిపాక రమేష్ మాదిగ, సింగారపు యాకయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.




# సిపిని మర్యాద పూర్వకంగా కలిసిన పోలీస్ అధికారులు



**వరంగల్ క్రైం ఆగస్టు2 ప్రభాతవార్త:**
ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని వివిధ విభాగాలకు బదిలీ అయి నూతన బాధ్యతలు స్వీకరించిన ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు వరంగల్ సోలీస్ కమిషనర్ ఎ.సి.రంగనాథ్ ను బుధవారం మర్యద పూర్వకంగా కటుసుకోని పుష్పాగుచ్చాలు, మొక్కలను అందజేశారు. పోలీస్ కమిషనర్‌ను కలిసిన వారిలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి, ట్రాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూధన్, ట్రాఫిక్ ఎసిపి, స్పెషల్ బ్రాంచ్ సెక్యూరిటీ ఏసిపి రమేష్ కుమార్, సిసిఆర్బీ సిటిసి ఏసిపిలు కృష్ణ, రమణబాబు ఐటీ కోర్ ఇంచార్జ్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రావు, సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ శంకర్ నాయక్ వున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అధికారులు వారికి అప్పగించిన పనులు సక్రమంగా నిర్వర్తిస్తూ సత్ఫలితాలను తీసుకరావాలని తెలిపారు.

# అధైర్యపడకండి అండగా ఉంటా

## డివిజన్ల వారీగా నిత్యవసర సరుకుల పంపిణి

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
ఇటీవల కురిసిన భారీవ ర్షాలకు నిరాశ్రయులైన ముంపు బాధితులను ఆదుకోవాలనే సంకల్పంతో వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నియోజకవర్గ వ్యాప్తంగా నిత్యవసర సరుకుల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా బుధవారం 12, 19, 28, 32, 35, 40వ డివిజన్లలో ముంపుకు గురైన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే నరేందర్ వారికి వారానికి సరిపడా నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ ముంపుకు గురైన ప్రజలను ఆదుకోవాలని ఎన్ఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నిత్యవసర సరుకుల పంపిణి చేపట్టామని వర్షాల కారణంగా ఇండ్లు నీటమునగడంతో ఇండ్లలో సామాన్లతో పాటు నిత్యవసర సరుకులు తడిసి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొంత మేర ఆదుకోవాలనే ఉద్దేశంతో వారం రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు అందిస్తున్నాని నియోజకవర్గంలో ముందపుకు గురైన ప్రాంతాల్లో సుమారు 6వేల మందికి అందించబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఆపద వచ్చిన ప్రతిసారి తాను ప్రజలను ఆదుకోవడం జరుగుతుందని కరోనా సమయంలో 25వేల మందికి నిత్యవసర సరుకులు పంపిణి చేశానని గుర్తు చేస్తూ నేడు మళ్లీ ఆపత్కర పరిస్థితి వచ్చిందని ప్రజలు రుణం తీసుకోవడం నా బాధ్యతగా భావించి వారికి అండగా ఉండాలనే ఈ పంపిణి కార్యక్రమాలను చేపట్టారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు కావటి కవిత, గందె కల్పన, నవీన్, పల్లం పద్మ, రవి, ఓని స్వర్ణలత, భాస్కర్, మరుపల్లి రవి, వస్కుల బాబు, సోమిశెట్టి ప్రవీణ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

# సిటీ మహిళ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా నారగోని స్వప్న



**వరంగల్ ఆగస్టు2 ప్రభాతవార్త:**
వరంగల్ సిటీ మహిళ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గారగోని స్వప్న మురరళి గౌడ్ ను నియవిసన్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నారగోని స్వప్న మాట్లాడుతూ మహిలలకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ తనకు ఈ అవకాశం ఇచ్చిందని పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ మాజీ మంత్రి శ్రీమతి కొండ సురేఖ మురళీధర్ రావులకు జిల్లా రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వరంగల్ నగరంలో తల్లిపాల వారోత్సవాలు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పైడిపల్లి సెక్టర్ ఏనుమాముల 5వ సెంటర్‌లో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడీఎస్ సూపర్వైజర్ జక్కుల లావణ్య మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు ముర్రుపాలు, తల్లిపాల ప్రాధాన్యత గురించి వివరిస్తూ వ్యక్తిగత పరిశుభ్రతపై కూడా అవగాహన కల్పించి ముఖ్యంగా చిన్న పిల్లలకు ఆరు నెలల వయసు వరకు తప్పని సరిగా తల్లిపాలు పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కే.లత, ఆయాలు, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

# భాదిత కుటుంబానికి బియ్యం చేయూత

**వరంగల్ ఆగస్టు2 ప్రభాతవార్త:**
భాదిత కుటుంబానికి సిద్దం రజిత నరేష్ పటేల్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ పరిధిలోని 33వ డివిజన్లో తోట కౌసల్య కోడుకు తోటరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు అది తెలుసుకున్న సిద్దం నరేష్ పటేల్ వారికి 50 కేజీల రైస్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ రాజేష్, ముత్తినేని శ్రీనివాస్, జిలకర వీరస్వామి, చాట్ల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# హరిత భారత్ కార్యాక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ నగరం 22వ డివిజన్ కొత్తవాడలో శ్రీచైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా హరితభారత్ అనే పేరుతో మొక్కులు నాటే




కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యారణాన్ని కాపాడాలని ప్రతి విద్యార్థి తమవంతుగా ఒక మొక్క నాటాలని, మామూలు రోజుల్లో కూడా మొక్కలు నాటాలని పిలుపునాచ్చరు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీమ, పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ.విద్య, డీజీఎం చేతన్, ఆర్ఊ రాంకీ, అకాడమిక్ కోఆర్డినేటర్‌లు మహేష్, డీన్ రాజు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలి కుటుంభానికి పరామర్శ



**వరంగల్ ఆగస్టు2 ప్రభాతవార్త:**
గ్రేటర్ వరంగల్ లోని 27వ డివిజన్ కు చెందిన దివ్యాంగురాలు కుమారి మహాల సోమవారం మృతి చెందడ జరిగింది. జిల్లా ప్రధాన కార్మదర్శి అంబటి రాజేందర్ అధ్యక్షతన స్థానిక కార్పోరేటర్ చింతాకల అనిల్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు ఎండి అజీమ్ బియ్యం అందజేయడం జరిగింది.

కాకతీయ 1 దివ్యాంగాల సమాఖ్య తరుపున కొంత ఆర్థిదక సహాయం చేసి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, కోశాధికారి గై.సతీష్, సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు అడ్లూరి వాణి, రాజేశ్వర్, అబ్దుల్ షబ్బీర్, బత్తిని రాజు, నీలం రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషి

## మండలంలో చేపట్టిన అభివృద్ధి కాంగ్రెస్, బిజెపికి కనిపిస్తలేదా

## మండల సమైక్య మహిళా భవన నిర్మాణానికి భూమి పూజ

## జడ్పిటిసి చాడ సరితా రెడ్డి



**వేలేరు ఆగస్టు2 ప్రభాతవార్త:**
మండల అభివృద్ధికి రైతుబంధు రాష్ట్ర సమితి అద్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషి చేస్తున్నారని, మండలలో చేపడుతున్న అభివృద్ధి పనులు కాంగ్రెస్, బిజెపి నాయకులకు కనిపిస్తా లేదా అని జెడ్పిటిసి చాడా నదిదత రెడ్డి అన్నారు. మండల సమాఖ్య మహిళ భవన నిర్మాణానికి బుధవారం జడ్పిటిసి చాడ సరిత రెడ్డి సర్పచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చాడ సరితా రెడినడ మాట్లాడుతూ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తన సిడిఎఫ్ నెధుల నుండి రూ.20 లక్షల మహిళా భవనం నిర్మాణానికి మంజూరు చేసినట్లు తెలిపురు. మహిళా భవనాన్ని సుమారు 500 మంది మహిళ సంఘం సభ్యులు పాల్గొని సమావేశం అయ్యే విధంగా ఉంటుందని అన్నారు. భవన నిర్మాణానికి అయ్యే అదనపు ఖర్చులు సైతం తానే మంజూరు చేస్తానని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చినట్టు తెలిపురు. గతంలో మహిళా సంఘం సభ్మురాలకు హామీఇచ్చిన విధంగా మండలంలోని ప్రతి ఒక్క మహిళా సభ్యురాలికి ఆగస్టు 15 వనరే చీనలను (డ్రెస్ కోడ్) పంపిణీ చేస్తామని చేస్తామని తెలిపారు. అనంతరం వేరేరు మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ 2 బత్తుల జ్యోతి భర్త నిరంజన్ ఇటీవల మరణించగా వారిని పరామర్శించి ఆర్ధిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆంగోతు సంపత్, కోఆప్షన్ జానీ, ఎంపీటీసీలు ఇట్టబోయిన సంధ్య, బాలే వింకటేశ్వర్లు, తహసిల్దార్ సమ్మయ్య, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ఏ ఈ శ్రీవాణి పవిత్ర, ఏపీఎం జయసుధ, ఏపీవో విజయ, మండల సమాఖ్య అధ్యక్షురాలు కోమల, నాయకులు విజేందర్ రెడ్డి, జోగు ప్రసాద్, బైరి శ్రీనివాస్, దండ విశ్వేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# బమ్మెర, జఫర్‌గడ్ టూరిజం ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

-జిల్లా కలెక్టర్

సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

బమ్మెర, జఫర్‌గడ్, టూరిజం ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్టు డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారావు, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా టూరిజం ప్రాజెక్టు పనులకోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని అందులో భాగంగానే పాలకుర్తి, వల్మిడి, బమ్మెర జఫర్‌గడ్ తదితర పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేయుటకు ప్రత్యేక కార్యాచరణ ద్వారా పనులు



నిర్వహిస్తున్నారని తెలిపారు. బమ్మెర, జఫర్గడ్‌లలో అంతర్గత రోడ్లు వసతి గృహాలు మెట్లు, కొండపై గుండం తదితర అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ తనకు నివేదిక అందించాల్సిందిగా ఆదేశించారు. సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి గోపాల్‌రావు, ఆర్‌అండ్ బి ఈఈ హుస్సేన్, పురావస్తు శాఖ అధికారి నరసింహ నాయక్, సంబంధిత కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి

-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతీ ఇంట్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. 2023సంవత్సరానికి తల్లిపాల వారోత్సవాల గోడపత్రికను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిడ్డపుట్టిన ఒక గంటలోపు ముర్రుపాలు తాగించాలని, చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆగస్టు 1నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ 2023సంవత్సరానికి ఉద్యోగస్థులైన తల్లిదండ్రులు తమ పిల్లలకు తల్లిపాలు కొనసాగించేందుకు సహకరిద్దాం అనే థీమ్‌తో పనిచేయాలన్నారు. ఆరోగ్యం, మెప్మా, మహిళా స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా కార్యక్రమాలు క్షేత్రస్థాయికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా శిశు సంక్షేమ అధికారి జయంతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అందరి సహకారం మరిచిపోలేనిది

-తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 2 ప్రభాతవార్త :



డివిజన్‌కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న లావుడ్య పూల్‌సింగ్ చౌహాన్ బదిలీపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని బాచ్పల్లి మండల తహసీల్దార్‌గా బదిలీ కావడం జరిగింది. ఈసందర్భంగా బుధవారం ఆర్ఐలు అర్జున్, రవీందర్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి తహసీల్దార్‌ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ విధి నిర్వహణలో తాను అందరికి న్యాయం జరిగేలా కృషి చేయడం జరిగిందన్నారు. తాను ఎక్కడ విధులు నిర్వహించినా ఇక్కడ సహకారమందించిన ప్రతీ ఒక్కరిని మరిపోనని, అవి తనకు తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోరామ్మూర్తి, సర్పంచ్ తాటికొండ సురేష్, ఆకుల కుమార్, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ దేవేందర్, వీఆర్ఏలు తాళ్లపల్లి జయరాజ్, పొలెపు శ్రీనివాస్, ఎలిశాల రాము, రమ్య, అనిల్, అభి, శివ, అశోక్ పాల్గొన్నారు.

## శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వామివారి హోమం మాసకళ్యాణం

చిల్పూర్, ఆగస్టు2 ప్రభాతవార్త :

చిల్పూర్ వెంకన్న స్వామివారి సన్నిధిలో అత్యంత వైభవంగా మంత్రోచ్ఛరణలతో అంగరంగ వైభవంగా స్వామివారి హోమము, మాసకళ్యాణం నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు వివిధ గ్రామాల నుంచి పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, గ్రామసర్పంచ్ ఉద్దెమారి రాజకుమార్, ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్, రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

## నూతన ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన వాసం రామ్మూర్తి

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 2 ప్రభాతవార్త :



డివిజన్‌కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవోగా విధులు నిర్వహించిన కృష్ణవేణి నర్సంపేటకు బదిలీ అయ్యారు. ఆస్థానంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోగా వాసం రామ్మూర్తి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తాను గతంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, నర్సంపేట మండలాల తహసీల్దార్‌గా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. పదోన్నతిపై స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. పాలన పరంగా భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రతీ ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## ఓపెన్‌స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జఫర్‌గడ్, ఆగస్టు 2 ప్రభాతవార్త :

అర్ధాంతరంగా చదువు ఆపేసిన వారికి ఓపెన్ స్కూల్ విద్యావిధానం ఓ వరం అని జిల్లాపరిషత్ హైస్కూల్ జఫర్‌గడ్ హెచ్ఎం చాడ గణేష్‌రెడ్డి అన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో



ఓపెన్‌స్కూల్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను ఓపెన్‌స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్రావుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా జఫర్గడ్ హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం చాడ గణేష్‌రెడ్డి మాట్లాడుతూ ఓపెన్‌స్కూల్ విద్య సులభంగా ఉంటుందని ఆసక్తి ఉన్న అభ్యర్థులు టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు పొందాలని సూచించారు. ప్రవేశాలు పొందేవారు జడ్పీ పాఠశాల అధ్యయన కేంద్రంలో సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి ప్రవేశం పొందాలన్నారు. ఆగస్టు 10వరకు గడువు ఉందని, అపరాధ రుసుముతో ఆగస్టు 31వరకు అవకాశ ఉంటుందని తెలిపారు. మిగతా వివరాలకు ఇన్‌చార్జి హెచ్ఎం 9849079879నంబర్‌ను సంప్రదించలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి.వేణుగోపాల్, బాలప్రతాప్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, శ్రీలత, సుస్మిత, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

పాలకుర్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త :

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీకాంత్ కథనం ప్రకారం మండలకేంద్రానికి చెందిన మస్కు అంజనేయులు(40) పాలకుర్తి నుంచి జనగామకు వెళ్లుతుండగా పాలకుర్తి శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తలకు,కాళ్లకు తీవ్రమైన గాయాలు కావడంతో వైద్యపరీక్షల నిమిత్తం వరంగల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు ఆయన చెప్పారు. మృతుడి కుమారుడు రాజేష్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

## చెరువులో పడి ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

రఘునాథపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :



చెరువులోపడి ఫీల్డ్ అసిస్టెంట్ మృతిచెందిన సంఘటన బుధవారం మండలంలోని కోడూరు గ్రామంలో జరిగింది. పోలీసుల వివరాలు కోడూరు గ్రామానికిచెందిన పూజారి యాకస్వామి (37) ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడు. ఆదివారం ఉదయం 10గంటలకు బయటకు వెళ్లుతున్నానని తన చిన్న కూతురుతో చెప్పి వెళ్లాడు. రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేస్‌పెట్టారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతని ఆచూకి కనుగొనే ప్రయత్నంలో ఉన్నారు. బుధవారం కోడూరు పెద్దచెరువు కట్టపై అటుగా వెళ్లుతున్న రైతులకు అతని బైకు కనిపించింది. దీంతో చుట్టుపక్కల వెతుకగా చెరువులో తేలిన శవం కనిపించింది. పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి తప్పిపోయిన యాకస్వామిగా గుర్తించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కుందారం కెనాల్ వద్ద ఘోర రోడ్డుప్రమాదం

- సంఘటనలో ఒకరు మృతి నలుగురికి గాయాలు

లింగాలఘణపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త :

లింగాలఘణపురం మండలం కుందారం కెనాల్ వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరో నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నుంచి హైదరాబాద్‌కు టీఎస్ 13ఇసి 7426నంబరు గల ఎర్టిగా కారులో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు వెళ్లుతుండగా లింగాలఘణపురం మండలం కుందారం గ్రామంవద్ద అతివేగం, నిద్రమత్తులో చెట్టును ఢీకొనగా అందులో ప్రయాణిస్తున్నవారిలో సింధూజ(25) అక్కడికక్కడే మృతిచెందగా కారు డ్రైవింగ్ చేసునతన్న అంబటి ప్రశాంత్, అతడి తండ్రి శ్రీను, తల్లి అంబటి నాగమణిలకు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి 108 వాహనం ద్వారా తరలించినట్లు తెలిపారు. వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# చిల్లరగాండ్ల మాటలు పట్టించుకోను

**- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**



*బచ్చన్నపేట, ఆగస్టు 2 (ప్రభాతవార్త) :* నియోజకవర్గంలో ఎమ్మెల్యే సీటుపై చిల్లర మల్లర మాటలు మాట్లాడుతున్న నాయకుల మాటలు పట్టించుకోబోనని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండలకేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిలు జనగామ ఎమ్మెల్యేసీటుపై నువ్వానేనా అన్న దుష్ప్రచారాన్ని తెల్పి చెప్పారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తనకు స్వయంగా ఫోన్‌చేసి మాట్లాడాడని బీఆర్ఎస్‌పార్టీలో నాకంటే మీరే సీనియర్లని, జనగామ ఎమ్మెల్యే సీటుపై నాకు ఎలాంటి ఆలోచన లేదని నీ పేరే ప్రస్తావిస్తామని అదేవిధంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తనతో మాట్లాడుతూ నా ఎమ్మెల్సీ పదవీకాలం చాలాకాలం ఉందని, ఎమ్మెల్యే సీటుపై నాకు ఎలాంటి అభిప్రాయం లేదని, బీఆర్ఎస్ అధినేత రాష్ట్ర సీఎం నిర్ణయం ప్రకారమే ముందుకు వెళ్తామని అన్నారు. అనంతరం ముత్తిరెడ్డి మాట్లాడుతూ తనను రెండవసారి ఎమ్మెల్యేగా 35వేల మెజార్టీతో గెలిపించిన జనగామ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానని, మళ్లీ మూడోసారి ముచ్చటగా ఎమ్మెల్యే జనగామ టికెట్ తనకే ఇస్తారని సీఎం కేసీఆర్‌పై నాకు నమ్మకం ఉందని, నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షులుదూడల కనకయ్య, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, మండల సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, సర్పంచ్‌లు నరెడ్ల బాల్‌రెడ్డి, జిల్లెల్ల మహేందర్, వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, గుర్రపు బాలరాజు, నరేందర్, షబ్బీర్, జంగిటి సిద్దులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించిన భాజపా నాయకులు

*పాలకుర్తి, ఆగస్టు 2 (ప్రభాతవార్త) :* మండలంలోని విస్నూరు గ్రామంలో ఇటీవల కాలంలో మృతిచెందిన బీజేపీ యువ కార్యకర్త జనగాం సాయి కుటుంబాన్ని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, దామోదర్‌రెడ్డి బుధవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సాయి మృతి పార్టీకి తీరని లోటు అని, ఉత్సాహంతో పనిచేసేవాడని, అలాంటి కార్యకర్తను కోల్పోవడం పార్టీ తీరని లోటు అని, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. వారి వెంట పార్టీ మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్, రామారావు, నిరంజన్‌అశోక్, వెంకటేష్, యాకన్న, రవి పాల్గొన్నారు.



# ఆంజనేయులు మృతిపార్టీకి తీరనిలోటు

*పాలకుర్తి, ఆగస్టు 2 (ప్రభాతవార్త) :* మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ఎం.ఆంజనేయులు మృతిపార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. ప్రమాదంలో మృతిచెందిన ఆంజనేయులు భౌతికకాయానికి బుధవారంపూల మాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడుని కోల్పోవడం చాలా బాధకరమని ఆమె అన్నారు. ఆంజనేయులు కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని ఆమె చెప్పారు. ఆమెవెంట పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా ముంపు బాధితులకు ఆర్థిక సాయం అందజేత

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 02, (ప్రభాతవార్త):* ఇటీవల వచ్చిన భారీ వర్షాలు, వరదలకు ముంపుకు గురైన కొండాయి గ్రామానికి చెందిన 60 మంది గిరిజనులకు ఐటిడిఏ ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా ఒక్కొక్కరికీ రూ. 10 వేల నగదును ఆర్థిక సహాయంగా బుధవారం ఐటిడీఏలో జరిగిన కార్యక్రమంలో పీవో అంకిత్, ములుగు జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి లు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, ఏపిఓ వసంతరావు, ఎస్వో రాజ్ కుమార్, తహసీల్దార్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తిదారులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే రూ.లక్ష పథకం

**-ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**



*జనగామ టౌన్, ఆగస్టు2 (ప్రభాతవార్త) :* అంతరించి పోతున్న కులవృత్తిదారులను ఆర్థికగా బలోపేతం చేయాలనే ఉద్దేవంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లక్షరూపాయల ఆర్థికసహాయ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక భ్రమరాంబ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన బీసీ కులవృత్తులకు లక్షరూపాయల ఆర్థికసాయం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొని ఎంపికైన ఒక్కో లబ్ధిదారునికి రూ.ఒకలక్ష సహాయ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో లక్ష ఆర్థికసాయం కోసం సుమారు 5258 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించిన పిదప 3684లబ్ధిదారులు ఎంపికైనారని, ప్రస్తుతం దాదాపు 298మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చెక్కులను అందించామని తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులందరికి ఆర్థికసాయం మరో విడుదల అందించుటకు స్వయంగా నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అర్హులైన కుల వృత్తుల వారికి ఆర్థికసాయం అందించి వారి జీవనోపాధిని బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం బీసీ కులవృత్తులపై ఒకలక్ష సహాయ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, ఆర్డీవో మురళీకృష్ణ, బీసీవెల్ఫేర్ అధికారులు మురళీ, రవీందర్, నియోజకవర్గంలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పట్టణంలోని కౌన్సిల్ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**

*బచ్చన్నపేట, ఆగస్టు2 (ప్రభాతవార్త) :*



యువతీ యువకులు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో 18ఏళ్ల నిండిన ప్రతీ ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించడమే తమ లక్ష్యం అని మండలకేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన యువతకు 250మందికి డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్ పత్రాలను అందచేశారు. యువత ప్రమాదాల బారిన పడకుండా పోలీసుల తనిఖీల్లో లైసెన్సులు లేనందున ఓవర్‌స్పీడ్‌గా నడిపి భయాందోళనకు గురై కిందపడి తీవ్రగాయాల పాలవుతున్న యువతనుచూసి చలించి తన సొంత ఖర్చులతో ఉచిత లైసెన్స్‌లు ఇప్పించే నిర్ణయం తీసుకున్నామని మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు తన దృష్టికి తీసుకరావడంతో అందరి అభిప్రాయం మేరకు ఉచిత లైసెన్స్‌లు ఇప్పిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 2,200లైసెన్స్‌లు ఆన్‌లైన్ చేసుకున్నారని నియోజకవర్గంలో ఎంతమంది యువకులైనా లైసెన్స్‌లు ఇప్పించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షులుదూడల కనకయ్య, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, మండల సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, సర్పంచ్‌లు నరెడ్ల బాల్‌రెడ్డి, జిల్లెల్ల మహేందర్, వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, గుర్రపు బాలరాజు, నరేందర్, షబ్బీర్, జంగిటి సిద్దులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శించిన కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్

*కొడకండ్ల, ఆగస్టు2 (ప్రభాతవార్త) :* మండలంలోని రామవరం గ్రామంలో ఇటీవల మరణించిన కల్లుగీత కార్మికుడు చెరుకు సైదులు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి కల్లుగీత కార్పోరేషన్ నుంచి రూ. 25వేలు ఆర్థిక సహకారాన్ని కార్పోరేషన్ చైర్మన్ పల్లెరవికుమార్, సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అందచేశారు. అనంతరం బొమ్మగాని ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌడ నాయకులు బొమ్మగాని విక్రమ్, సర్పంచ్ శిరీష మల్లేశ్, దండంపల్లి సోమయ్య, దేశగాని నాగరాజు, ఉపసర్పంచ్ దేశగాని సోమయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రామోజీ, స్థానిక ఎంపీటీసీ చెంచు మణెమ్మ, రాజిరెడ్డి, కుమార్, కొమురయ్య, పర్శరాములు, కార్తిక్, రఘు, వెంకన్న, వార్డుసభ్యులు పాల్గొన్నారు.






# నిర్దేశిత లక్ష్య సాధనకు సహకరించాలి

**సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావు**

*కోల్‌బెల్ట్, ఆగస్టు02, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా గనులలో నిర్ధేశిత లక్ష్యంను సాధించుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జూలై మాసంలో సాధించిన బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. భూపాలపల్లి ఏరియా గనులలో జూలై మాసంలో 338000 టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా కేవలం 44 శాతం సాధించి 150023 టన్నులను సాధించటం జరిగిందని అన్నారు. రోజువారిగా 5319 టన్నులు ఉత్పత్తి జరుగగా బొగ్గు రవాణ 7833 టన్నుల సరాసరి రవాణ చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో కేటికే 1వ గనిలో 27000 టన్నులకు గాను 20753 కేటికే 5లో 34000 టన్నులకు గాను 18559, కేటికే 6లో 21000 టన్నులకు గాను 10146, కేటికే 8లో 41000 టన్నులకు గాను 12429 టన్నులు ఉత్పత్తి జరిగిందన్నారు. కేటికే ఓసీపీ 85000 టన్నులకు గాను 50375 టన్నులు, కేటికే ఓసీపీ 03 130000 టన్నులకు గాను 37761టన్నులు ఉత్పత్తి చేశామన్నారు. ఆగస్టు మాసంలో 3.33 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉందని, గత నెలలో కురిసిన వర్షాల సమస్యను అధిగమించి అధికోత్పత్తి చేసేందుకు సమిష్టి కృషి చేయాలని కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు హాజరు శాతంను పెంచుకోవాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి కోసం పనిచేయాలని, జీరో ప్రమాదాల కోసం పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఓటుజిఎం వెంకటయ్య, డిజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం, ఏజీఎం జోతి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బి శ్యాంప్రసాద్, క్రాంతికుమార్ పాల్గోన్నారు.

## మోరంచపల్లి గ్రామాన్ని సందర్శించిన కేంద్ర బృందం

*భూపాలపల్లి రూరల్ ,ఆగస్టు 2 (ప్రభాతవార్త):*



భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి గ్రామాన్ని కేంద్ర బృందం సందర్శించింది. వరదల తాకిడికి గ్రామం అంతా అతలాకుతలం అయిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో బుధవారం కేంద్ర బృందం పర్యటించింది. ప్రతీ ఇంటిలోని యజమానులను కలిసి వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, గ్రామంలో తెగిన మోరంచవాగు జాతీయ రహాదారిని కూడా పరిశీలించారు. ఈ మేరకు పూర్తి స్థాయిలో నష్టం అంచనా రూపొందించి కేంద్రానికి నివేధిస్తామని వారు వెల్లడించారు. వారి వెంట జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా, ఎస్పీ పుల్లా కరుణాకర్‌తో పాటు జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

## రిజర్వేషన్‌ల సాధన కొరకు యాదవులు ఉద్యమ బాట పట్టాలి

**- భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసరి నగేష్‌యాదవ్**

*భూపాలపల్లి,ఆగస్టు 2 (ప్రభాతవార్త):*




జర్వేషన్‌ల సాధన కొరకు యాదవులు ఉద్యమ బాట పట్టాలని భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసరి నగేష్‌యాదవ్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో జిల్లా నాయకులు గజ్జి జితేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదివేల కోట్లతో యాదవ్ కార్పోరేషన్ ఏరాపటు చేయాలని, కుల గణన చేపట్టి జనాభా దామాష ప్రకారం యాదవులకు అన్ని రాజకీయపార్టీలు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతీ నియోజకవర్గానికి ఒక యాదవ హాస్టల్ నిర్మించాలని, గొర్ల కాపరులకు సంబంధించిన 559, 1016 జీవోలను అమలు చేసి గొర్లకు ఇన్సూరెన్స్, గొర్ల కాపరులకు ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించాలన్నారు. జిల్లాలో ఉన్న యాదవులు పార్టీలకు అతీతంగా ఉద్యమబాట పట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవూరి ఓదేలు యాదవ్, పెంట రవి యాదవ్, ఒడ్డాల తిరుపతి యాదవ్, గాలి సుధాకర్ యాదవ్, అంబటి అశోక్ యాదవ్, కాసం ఓదేలు యాదవ్, మర్రి నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీ సంఘం మండల అధ్యక్షుడిగా సదానందం

*గణపురం, ఆగస్టు 2 ప్రభాత వార్త:*

గణపురం మండల శ్రీ లక్ష్మీ గణపతి తాపీ వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా సల్వాది సదానందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం కమిటీ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించగాఉపాధ్యక్షులుగా గడ్డం వెంకటేశ్వర్లు, కార్యదర్శి చింతలచెర్ల ఆనందం, సహాయ కార్యదర్శి ఫిట్ల దేవేందర్, కోశాధికారి మామిళ్ల రాజు, గౌరవ అధ్యక్షులుగా గడ్డం శ్రీహరి, మేకల రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి సారయ్య, మామిడి సదయ్య, దండబోయిన నర్సయ్యలు పాల్గొన్నారు.

## హనుమాన్ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మదర్

*గణపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త:*

హనుమాన్ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎండీ షేక్ మదార్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సంఘం గౌరవ అధ్యక్షులుమోరే రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కార్యదర్శిగా ఇంజపెల్లి కిరణ్, ఉపాధ్యక్షులుగా సామర్ల నరేష్, బానోత్ హరిలాల్, కోశాధికారిగా అంకం రాజులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల మనోహర్‌గౌడ్, నాగపురి శ్రీనివాస్ గౌడ్, మార్క శేఖర్‌గౌడ్, వినోద్, సూర్యం గౌడ్, అరిగెల జనార్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పనికి తగిన వేతనం అందించాలి

*మొగుళ్లపల్లి, ఆగస్టు 2 ప్రభాత వార్త:*

ఎన్‌పీడీసీఎల్‌లో రాత్రి, పగలు అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులకు పనికి తగిన వేతనం అందించాలని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆన్‌మ్యానుడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కిరణ్‌గౌడ్ డిమాండ్ చేశారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలేవీ తలెత్తినా ఆన్‌మ్యాన్ ప్రత్యామ్నాయ కార్మికులే ముందు గుర్తుకొస్తారన్నారు. విద్యుత్ సిబ్బందికి సహాయకారిగా మాత్రమే ఉండాల్సిన వారే అన్ని పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## నష్టపోయిన రైతులందరికి రూ. 2 లక్షల పరిహారం అందించాలి

**- టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు**

*మొగుళ్లపల్లి, ఆగస్టు 2 ప్రభాత వార్త:*



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులందరికి ప్రభుత్వం రూ. 2 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వరదలతో నష్టపోయిన ప్రజలందరికి కాంగ్రెస్‌పార్టీ ఎళ్లవేళలా అండగా ఉంటుందన్నారు. వరదలతో సర్వం కోల్పోయిన ప్రజలకు సింగరేణి, జెన్‌కో, సేవ్ నిధులు, విపత్తుల నిధులతో అభివద్ధి చేయాలని అన్నారు. తక్షణ సహాయం కింద రూ. 50వేలు, మతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున అందించాలన్నారు. మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి, బ్లాక్ ప్రెసిడెంట్ బండి సుదర్శన్,నడిగోటి రాము, పడిదల ప్రకాష్‌రావు, తక్కళ్లపల్లి రాజు, నీరటి మహేందర్, పులి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మణిపూర్ సంఘటనపై ఖండన

*కోల్‌బెల్ట్, ఆగస్టు02, ప్రభాతవార్త*



మణిపూర్ అల్లర్లకు ప్రభుత్వం భాధ్యత వహించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ప్రజా సంఘాల ఆద్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాలభేరి రాష్ట్ర అద్యక్షుడు పీక కిరణ్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య మాట్లాడుతూ గత రెండు నెలల నుండి మణిపూర్‌లో మైధీలకు, కుకిలకు మధ్య జరుగుతున్న గొడవలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని ఆరోపించారు. ఈ క్రమంలో ఆ రాష్ట్రం అగ్నిగుండంగా మారిందని, గిరిజనులు, గిరిజనేతరులకు మధ్య యుద్ధ వాతావరణం నెలకొందని, నగ్నంగా ఆదివాసీలను ఊరేగిస్తుంటే పట్టించుకోవటం లేదని అన్నారు. మణిపూర్‌లో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటివల కురిసిన భారీ వర్షాల కారణంగా తెలంగాణలోని పలు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయని, ప్రజలు నిరాశ్రయులయినందున వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరదల్లో కొట్టుకుపోయిన కుటుంబాలకు 50 లక్షల చొప్పున చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ కర్ణాటకపు సమ్మయ్య, సిపిఐ ఎంఎల్ రెబరేషన్ జిల్లా కార్యదర్శి మారెపల్లి మల్లేష్, ఉత్తర తెలంగాణ రాష్ట్ర సమితి జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్, ఐఎఫ్‌టియు నాయకులు చంద్రగిరి శంకర్, సీపీయుఎస్ఐ జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మన్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షుడు శేఖర్‌నాని, యువైఎఫ్ఐ రాష్ట్ర అద్యక్షుడు అక్కల బాపు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి రాసమల్ల భద్రయ్య, సామాజిక కార్యకర్త నాగలింగం, హెచ్ఎంఎస్ నాయకుల పులిపాక చంద్రశేఖర్ పాల్గోన్నారు.

## వరద బాధితులకు చీరల పంపిణీ

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 02, ప్రభాతవార్త:*

ఇటీవల వరద ముంపుకు గురైన కొండాయి మల్యాల, దొడ్ల గ్రామాలకు చెందిన బాధితులకు మాంగళ్య షాపింగ్ మాల్ వరంగల్ వారి ఆధ్వర్యంలోదిన ఏటూర్‌నాగారంలోని పునరావాస కేంద్రాలలో బుధవారం సుమారు 500 పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలకు, సర్వం కోల్పోయిన బాధితులకు తోడ్పాటు అందించిన మాంగళ్య షాపింగ్ మాల్ యాజమాని ఓం నమ శివాయను పలువురు అభినందించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కూనూరు మహేస్ గౌడ్, ఖాజా పాషా, తాడూరి రఘు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలామృతం, కోడిగుడ్ల పంపిణీ



కురవి, ఆగస్టు02, ప్రభాతవార్త

మండలంలోని బిబినాయక్‌తండా గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంలో బాలింతలు, గర్భిణీలకు బుధవారం బాలామృతం, క్రోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ బోడ శ్రీను మాటాడుతూ.. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్లు బోడ పద్మ, భూక్య సరోజ, మాలోతు శారధ, ఆయాలు, పిల్లలు పాల్గొన్నారు.

# సాగుచేసుకుంటున్న గిరిజన రైతులందరికి పట్టాలు అందించాలి




గార్ల, ఆగష్టు2 ప్రభాతవార్త:

మండల పరిధిపుల్లూరు రెవిన్యూ పరిధి చిన్నబంజరా తండా, కట్టుకుంట తండాకు చెందిన గిరిజన రైతులు ఎన్నోయేండ్ల తరబడి సాగుచేసుకుంటున్నా పట్టాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుండటం సరికాదని వెంటనే అర్హులందరికి పట్టాలు ఇవ్వాలని న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. గిరిజన సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని మండల కేంద్రంలో పార్టి ఆద్వర్యంలో ప్రదర్శన ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. పుల్లూరు రెవిన్యూ పరిధిలో సుమారు12వందల ఎకరాలు సాగుచేసుకుంటుండగా 11వందల ఎకరాలకు పైగా పట్టాలు ఇచ్చారని, 95ఎకరాలకు పట్టాలు ఇవ్వకుండా కార్యాలయం చుట్టు తిరుగుతు పరిగాడ్పులు కాచినా పట్టాలు ఇవ్వక ఇబ్బందుల పాలుచేస్తున్నారన్నారు. పట్టాలు పంపిణిలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులందరికి సాగుహక్కుపటాటలు ఇవ్వాలని లేనియెడలా జరిగిన అక్రమాలపై దశలవారిగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐకెఎంఎస్ మండల అద్యక్ష, కార్యదర్శి సూత్రపు మనోహర్, మట్టపల్లి వీరభద్రం, వాంకుడోత్ సక్రు, చిరుమర్తి సర్వయ్య, రైతులు పంచిరామ్, తరుణ్, మోతిలాల్, వీరు, రమేష్, సక్రు, బాలు, సంతులాల్, తదితరులున్నారు.

# ప్రాధమిక విద్య బలోపేతానికి కృషి చేయాలి



గార్ల, ఆగష్టు2 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ బడుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తుందని ప్రాధమిక విద్యను బలోపేతం చేయుటకు ఉపాధ్యాయులు విధిగా కృషి చేయాలని మండల విద్యాధికారి పూల్‌చంద్ అన్నారు. బుధవారం ముల్కనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోర్స్ డైరక్టర్, అసిస్టెంట్ డైరక్టర్ ఆర్ వెంకట్రావ్ ఎంఎన్‌ఓ, ఎన్. సీతారామిరెడ్డి సిఎన్‌ఓ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన తొలిమెట్టు శిక్షణ శజబజరాన్ని ఆయన సందర్శించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఉపాధ్యాయులకు ఎస్‌సిఇఆర్‌టి రూపొందించిన పాఠ్యప్రణాళికలతో అభ్యాసదీపికలను విద్యార్థులకు సమర్ధవంతంగా బోధించుటకు ఈశిక్షణ శిభిరం ఎంతగానో తొడ్పడుతుందన్నారు. పాఠ్యప్రణాళికలతో కృత్యాధార బోధన చేయుట ద్వారా ప్రాధమిక విద్య బలోపేతానికి ఎంతగానో దోహదపడుతుందని, శిక్షణ శిబిరాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని ప్రాధమిక విద్య బలోపేతం కోసం విధిగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

# రోడ్డుప్రమాధంలో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

మరిపెడ, ఆగస్టు02, ప్రభాతవార్త



రోడ్డుప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మరిపెడ శివారులో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన కందుకూరి మన్సూర్ కుమారుడు కందుకూరి లక్ష్మణ్(21) హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలోనే మండలంలోని ఆనేపురం గ్రామంలోని పులిగుజ్జ ఈశ్వర్ తన స్నేహితుని బర్త్‌డేకు వచ్చి తిరిగి వారిద్దరూ బైక్‌పై వస్తున్న క్రమంలో మరిపెడ శివారు విద్య అర్బన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వద్ద ఓ చెట్టుకు బైక్ ఢికనడంతో అపస్మారక స్థితిలోకి చేరారు. స్థానికులు 108వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో లక్ష్మణ్ మృతిచెందగా ఈశ్వర్‌కు చికిత్స అందిస్తున్నా అతని పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి



మరిపెడ, ఆగస్టు02, ప్రభాతవార్త

తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని ఐసిడిఎస్ ఉల్లెపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. బుధవారం ఉల్లెపల్లి శివారు మాలోతుతండాలో అంగన్వాడి కేంద్రం టీచర్ రాసమల్ల కోటేశ్వరి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూపర్‌వైజర్ పద్మ తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రసానతో పాటు అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలతో పిల్లలకు రోగనిరోధకశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మధు, హెల్పర్ భారతి, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను అరెస్ట్‌చేయడం హేయమైన చర్య



కురవి, ఆగస్టు02, ప్రభాతవార్త

ఛలో రాజ్‌భవన్ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ నాయకత్వాన్ని అక్రమంగా అరెస్ట్‌చేయడం హేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్‌ఎఫ్‌ఐ మరిపెడ డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు అన్నారు. బుధవారం నాయకులతో కలసి కురవి మండలకేంద్రంలో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతుకను అరెస్ట్‌చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. నూతన జాతీయ విద్యావిధానం-2020ని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గత కొన్నిరోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికుల శిభిరానికి చేరుకొని వారికి మద్ధతు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని, కనీస వేతనాన్ని అమలు చేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక వీరేందర్, నిమ్మశెట్టి మురళి, నాయకులు వినయ్, వర్షిత్, వాసు, మనోజ్, అనిల్, ప్రవీణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# సబ్బండ వర్గాలకు సిఎం కేసీఆర్ అండ



మహబూబాబాద్, ఆగస్టు02, ప్రభాతవార్త

రాష్ట్రంలో అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సబ్బండ వర్గాలకు సిఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు కురవిరోడ్ సమీపంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల నుండి రూ.2కోట్లతో నిర్మిస్తున్న మోడ్రన్ దోబిఘాట్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిత్యం ప్రజల కష్టసుఖాల గురించి ఆలోచించే సిఎం కేసీఆర్ వారికి నిత్యజీవితంలో ఉపయోగపడే విధంగా ప్రణాళికలు రూపొందించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న మహనీయుడని కొనియాడారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు అభివృద్ధిపథంలో దూసుకపోతున్నారని ఇదంతా సిఎం కేసీఆర్ చల్లని చలువే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కమీషనర్ ప్రసన్నరాణి, గద్దె రవి, చిట్యాల జనార్ధన్, గోగుల రాజు, కర్పూరపు పద్మ, బుజ్జి వెంకన్న, బాలునాయక్, నిమ్మల శ్రీనివాస్, సురేష్, డౌలగర్‌శంకర్, అంబాల శివకుమార్, బిఆర్‌ఎస్ నాయకులు, రజక కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంప్‌హౌజ్ విద్యుత్ సమస్యతో నిలిచిపోయిన నీరు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు02, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని గోపాలపురం కాలనీలో ఉన్న మిషన్ భగీరథ పంప్‌హౌజ్ వద్ద విద్యుత్ సమస్యతో మోటార్లు ఆగిపోయి నీటిసరఫరా నిలిచిపోయినందున బుధవారం మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి కమీషనర్ ప్రసన్నరాణితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్, మిషన్ భగీరథ ఎన్‌సిసి అధికారులను పిలిపించి విద్యుత్ ప్యానెల్ బోర్డులను పరిశీలించి వారితో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యమ్నాయంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ ఎఈ సురేష్, విద్యుత్ ఎఈ సంగీత, మిషన్‌భగీరథ ఎన్‌సిసి ఎస్‌పియం రమణరావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నీలికుర్తి వాసి ఖమ్మంలో మృతి

మరిపెడ,ఆగస్టు02, ప్రభాతవార్త



మండలంలోని నీలికుర్తి గ్రామానికి చెందిన పాక బిక్షం కుమార్తె శ్రీకన్య(30) ఖమ్మంలో నివసిస్తూ వైరాలోని హెచ్.బి గ్యాస్ గోదాంలో పనిచేస్తుంది. ఈ క్రమంలో తన స్నేహితురాలైన నునావత్ రాణితో కలసి బైక్‌పై ఖమ్మం నుండి వైరాకు వెళ్తుండగా టేకులపల్లి బ్రిడ్జి సమీపంలో శ్రీశ్రీ సర్కిల్ వద్ద ఎదురుగా లారీ అతివేగంగా వచ్చి ఢికొనడంతో శ్రీకన్య అక్కడికక్కడే మృతిచెందగా నూనావత్ రాణికి తీవ్ర గాయాలు కాగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అయ్యారు.

# తొలిమెట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు,ఆగస్టు 02,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నుండి అమలు పరుస్తున్న భాషాగణిత సామర్థ్యాల శిక్షణ తొలిమెట్టు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఎంఈఓ. గుగులోతు రాము నాయక్ అన్నారు.మండల కేంద్రంలో బుధవారం తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలు విజయవంతంగా నిర్వహిస్తున్నాయని, ప్రధానంగా పాఠశాల విద్యలో ప్రాథమిక స్థాయి 1 నుంచి 5వ తరగతులు చదవడం రాయడంలో గల సామర్థ్యాల సాధనకు ఎంతగానో ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు.మండలంలోని అన్ని పాఠశాలలో కూడా అమలు పరచడం హర్షణీయమన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని మండలాల్లో నేటి నుంచి తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి తుమ్మ వెంకటేశ్వర్లు, రిసోర్స్ పర్సన్ కృష్ణమూర్తి, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



తొర్రూరు వార్త

## శ్రీరామగిరిలో తల్లిపాల వారోత్సవం

నెల్లికుదురు, ఆగస్టు 2, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరామగిరి అంగన్‌వాడీ కేంద్రాలు 1,2,3ల ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ వావిలాల సెక్టార్ సూపర్‌వైజర్ ఉషారాణ మాట్లాడుతూ....గర్భిణి స్త్రీలు ప్రసవించగానే తన బిడ్డకు గంటలోపు పాలు తప్పన సరిగా ఇవ్వాలన్నారు.ఈ పాలనే ముర్రు పాలు అంటారని,వీటిలో బిడ్డకు కావల్సిన రోగనిరోధకశక్తి అధికంగా ఉంటుందన్నారని,బిడ్డలకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించడం శ్రేష్టమని సమావేశంలో పాల్గొన్న త్రైమాసిక గర్భినీలకు పలు సూచనలు,సలహాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కనకతార,సుజాత,ఇందిర అయాలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం

నర్సింహులపేట,ఆగస్టు 2,ప్రభాతవార్త



తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎస్ విజయ,ఎం విజయ అన్నారు. బుధవారం మండలంలోని కౌసల్యదేవిపల్లి,ముంగిమడుగు గ్రామాల్లో తల్లిపాలు ఉత్సవాలను పురస్కరించుకుని గర్భిణీలకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లిపాల వలన బిడ్డకు లభించే ప్రయోజనాలు,వాటి విశిష్టతను గర్భిణీలకు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నీరజ,అరుణ,కవిత,నీల,ఆనమా, ఏఎన్ఎం నాగలక్ష్మి,ఆశావర్కర్లు ముచం,గర్భిణీలు,బాలింతలు,కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల అక్రమ డిప్యుటేషన్లు రద్దుచేయాలి : టిపిటిఎఫ్

నర్సింహులపేట,ఆగస్టు 2,ప్రభాతవార్త

నిబంధనలకు విరుద్ధంగా మండలంలోని కౌంసల్యదేవిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నుండి ఉపాధ్యాయుల్ని దంతాలపల్లి మండలంలోని రామాంజపురంకు కేటాయించారు.మండలాన్ని యూనిట్‌గా తీసుకుని, అదనంగా ఉన్న ఉపాధ్యాయులను అవసరం ఉన్న పాఠశాలకే కేటాయించాలి,కానీ ఓ మండలం నుండి మరో మండలానికి సర్దుబాటు చేయడానికి వీలు లేదన్నారు.ఈ విధంగా నిబంధలకు విరుద్ధంగా చేస్తున్న అక్రమ డిప్యుటేషన్లను వ్యతిరేఖిస్తున్నట్లు టిపిటిఎఫ్ మండల శాఖ,జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## కార్మిక గర్జనను విజయవంతం చేయండి

నర్సింహులపేట,ఆగస్టు 2,ప్రభాతవార్త



ఈ నెల 4న నిర్వహించే కార్మిక గర్జనను విజయవంతం చేయాలని ఏఐఎఫ్‌టియు తొర్రూరు డివిజన్ నాయకులు ఇరుగు వరుశరాం అన్నారు. బుధవారం మండలంలోని జయపురం గ్రామంలో కార్మిక గర్జనకు సంబందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా 60లక్షల మంది నిర్మాణ రంగ కార్మికులు ఉన్నారని,వీరిలో సగం మంది ప్రభుత్వ సంక్షేమపథకాల ఇన్సు రెన్సు లేని వారే ఉన్నారన్నారు.సమస్యల సాధన కొరకు చేపట్టిన కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మధు,సూరయ్య,వెంకన్న, సోమ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్ష బాధితులకు ఆర్థిక సహాయం

తొర్రూరు రూరల్,ఆగస్టు 2, ప్రభాతవార్త



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మహబూబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండలంలోని జెకే తండ గ్రామ వర్ష బాదితులకు తాత్కాలిక రక్షణ కోసం టార్పాలిన్,బ్లాంకెట్లను పంపిణీ చేశారు. అనంతరం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మహబూబాద్ డిసి సభ్యులు కుందూరి రాజేందర్‌రెడ్డి,తమ్మెర విశేశ్వర్‌రావు మాట్లాడుతూ....వర్ష బాదితులను ఆదుకోవాలనే దృక్పదంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో తమ్మెర వీరభద్రరావు,సర్పంచ్ బానోతు అచ్చమ్మ,బానోతు నరసింహా,ఆజ్మీర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### -మండల వైద్యాధికారి డాక్టర్ సుకుమార్

గోవిందరావుపేట ప్రభాతవార్త:

ప్రజలు వర్షాకాలంలో గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సుకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని బుస్సాపురం గ్రామంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ.. ఎంతో దూరం నుండి సిబ్బంది మందులు తీసుకొని వచ్చి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న క్రమంలో గ్రామంలోని ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను వైద్య సిబ్బందికి వివరించి పరిష్కారం పొందాలని అన్నారు. ఎప్పుడైనా ఆరోగ్య సంబంధ సమస్యలు ఏర్పడినట్లయితే స్థానిక వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ ఆరోగ్య శిబిరంలో 73 మందిని పరీక్షించగా ఇద్దరు జ్వర బాధితులు కాగా, ఇతర చిన్న చిన్న సమస్యలు ఉన్నవారిని గుర్తించి, పరీక్షలు నిర్వహించి, మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంఎం హెచ్ఈఓ సురేష్‌బాబు, హెల్త్ అసిస్టెంట్ కృష్ణయ్య, వెంకట నరసమ్మ, ఆశ కార్యకర్తలు రజిత, సరిత, పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా నిలిచిన కాకులమర్రి లక్ష్మణ్‌బాబు

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

మండలంలోని కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలు అకాల వర్షాల వరద ఉధృతికి కట్టు బట్టలతో నిలువ నీడ లేకుండా కష్ట కాలంలో ఆపదలో నిరాశ్రయులకు అండగా నిలవాలనే సహృదయంతో వరద ముంపు ప్రాంత కుటుంబాలకు నిలువ నీడకు టార్పలిన్, చీర, లుంగీ, దుప్పటి ములుగు జిల్లా ఏటూరునాగారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు(లక్ష్మణ్‌బాబు) అందించడం జరిగింది. లక్ష్మణ్‌బాబు ఆధ్వర్యంలో ఐటీడీఏ పీఓ అంకిత్, జిల్లా చైర్మన్ బడే నాగజ్యోతి,ఇ ఐటీడీఏ ఏపీఓ, ఏటూరునాగారం, మంగపేట, గోవిందరావుపేట ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ముంపు గ్రామ కుటుంబాలకు అందించడం జరిగింది.

## రజక సంఘం కార్యవర్గం ఎంపిక

నెల్లికుదురు, ఆగస్టు 2, ప్రభాతవార్త



మండల కేంద్రంలో మండల రజకసంఘం కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షులుగా కొలిపాక నారాయణ,ఉపాధ్యక్షులుగా సింగారపు రమేష్,ప్రధాన కార్యదర్శిగా పైండ్ల సోమేశ్వర్,సహాయ కార్యదర్శిగా బండి సంతోష్, కోశాధికారిగా సోగంటి సురేష్, డైరెక్టర్లుగా నట్ల రామచందర్,ఒరుగంటి రాంమల్లు,నట్ల సోమయ్య,వడ్డేపల్లి సదానందంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పిచ్చి మొక్కలను తొలగించాలి

తొర్రూరు,ఆగస్టు 02,ప్రభాతవార్త



జనవాసాల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని బాధితులు వేల్పుల మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ 6వ వార్డులో ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరిగి పురుగులు,దోమలు,పాములతో ఇబ్బందులు పడుతూ రోగాల వారిన పడుతున్నామని గత పది రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన మరుక్షణమే సానిటరీ ఇన్‌స్పెక్టర్‌ని పిలిచి వెంటనే శుభ్రం చేయమని చెప్పిన నేటి వరకు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం ఏమిటని స్వచ్ఛ సర్వేక్షన్ పేరుతో పట్టణాన్ని శుభ్రంగా ఉంచుతున్నామని చెప్పడమే తప్ప ఎక్కడ పరిశుభ్రత కనిపించడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి రోగాల భారీన పడకుండా ప్రజలను రక్షించాలని మహేష్ కోరారు.

# ప్రజాసమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

**మానుకోట కాంగ్రెస్ లీడర్ మురళీనాయక్**

**గూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని, ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో పాలకులు వ్యవహరించిన తీరే ఇందుకు నిదర్శనమని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ అన్నారు. గూడూరులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుఫాన్ వస్తుందని తెలిసి కూడా ప్రభుత్వం ఎలాంటి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టలేకపోయిందని, ఫలితంగా భారీ వర్షాల వల్ల ఎన్నో రకాలుగా నష్టాలను చవి చూడాల్సి వచ్చిందని ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు వాపోతున్నారని అన్నారు. బిఆర్ఎస్ పెద్దలు ఏ పని చేసినా తమ అవసరాల కొరకు మాత్రమే తప్ప ప్రజల అవసరాల కొరకు చేయడం లేదని విమర్శించారు. ప్రధానంగా గూడూరు మండలం ఏజెన్సీ ప్రాంతంలో ఉండడం వల్ల పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్నదన్నారు. ఈ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యే, మంత్రి ఇక్కడి సమస్యలపై పట్టించుకోకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో పంటలు, ఇళ్లు, రోడ్లు ధ్వంసమయ్యాయని, వీటిని ఈ పెద్దలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వర్షాలు కురిసి వెలిసిన తర్వాత మండలంలోని అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం గ్రామాన్ని ఎమ్మెల్యే



విహారయాత్ర రీతిలో సందర్శించారని, పబ్లిక్ స్టంట్ చేసే ప్రయత్నం చేసారని విమర్శించారు. అడవులు రక్షణ పేరుతో ఆ గ్రామాన్ని అక్కడి నుండి తరలించాలని ప్రయత్నించిన పెద్దలే మళ్లీ అక్కడికి వెళ్లి గ్రామస్తుల ముందు మొసలి కన్నీరు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. వరదల్లో పంట నష్టపోయిన రైతులకు ఎకరాన రూ.30 వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, రాష్ట్రంలో ఈ సారి అధికారం కాంగ్రెస్‌దేనని అన్నారు.

**అవకాశం నాకే...ఆశీర్వదించండి...**

రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి రావడమే కాకుండా తాను స్థానికుడిగా ఉన్నందున ఈ సారి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే టికెట్ తనకే ఇస్తుందని, ప్రజలు తనను ఆశీర్వదించి వారికి సేవ చేసే అవకాశం కల్పించాలని మురళీనాయక్ అభ్యర్థించారు. కాంగ్రెస్ చేపట్టిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో తాను పర్యటించి ప్రజా సమస్యలపై దృష్టి సారించానని, కష్టాల్లో ఉన్న వారిని పరామర్శించి ఆర్థికసాయం చేసానని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించానన్నారు. గతంలో తన కుటుంబం నుండి పలువురు పలు పదవులు నిర్వహించి ప్రజా సేవకే అంకితమై మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

**పలువురికి పరామర్శ...**

మండలంలోని అయోధ్యాపురం, గుండెంగ, పొనుగోడు గ్రామాల్లో మురళీనాయక్ బుధవారం పర్యటించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భారీ కాన్వాయ్‌తో ఆయన గ్రామాలను సందర్శించారు. అయోధ్యాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పూజారి శంకర్ తల్లి కొమురమ్మ మృతి చెందగా మురళీనాయక్ అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసారు. అనంతరం గుండెంగ ప్రాంతంలోని పలు తండాలను సందర్శించి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లు, పంటలు నష్టపోయిన వారిని కలిసి పరామర్శించి ఆర్థికసాయమందించారు. పొనుగోడు గ్రామాన్ని కూడా సందర్శించిన ఆయన ఇటీవల ప్రమాదాల్లో గాయపడి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ఆర్థికసాయం చేసారు. ఈ కార్యక్రమాల్లో మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి, చిట్టె వెంకటేశ్వర్లు, బొల్లికొండ మధు, అర్రెం వీరస్వామి, ప్రదీప్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రాంరెడ్డి, నరేష్‌రెడ్డి, శివకృష్ణ, వాగ్యాలతో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్తి పంటలో పేనుబంక సమస్య



**గూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త**

ప్రస్తుతం ప్రత్తి పంటలో పేను బంక, పచ్చ దోమ సమస్యలు ఎదురవుతున్నాయని, వాటి నివారణకు అవసరమైన క్రిమిసంహారక మందులు పిచికారి చేయాలని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి సూచించారు. డయాగ్నస్టిక్ ఫీల్డ్ విజిట్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గాజులగట్టు, పొనుగోడు గ్రామాలను సందర్శించి ప్రత్తి, వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాలతి రైతులకు పలు సూచనలు చేసారు. ప్రత్తిలో పేనుబంక, పచ్చ దోమ నివారణకు థయమేథోక్షం, అజాడిరక్టిన్ 1500 పిపిఎం లను, లేదా అసిటమిప్రైడ్, అజుడిరక్టిన్ 1500 పిపిఎం మందులను పిచికారి చేయాలన్నారు. నీటి ముంపుకు గురైన వరి నారు మడులు పసుపు రంగులోకి మారాయని, వాటికి కార్బన్డజమ్, మూడు 19 లను నీటికి కలిపి పిచికారి చేయాలని, వారం తర్వాత నాట్లు వేస్తామనుకునేవారు ఎకరానికి సరిపడే నారు మడిలో 800 గ్రాముల కార్బోఫురాన్ 3జి గుళికలు వేయాలన్నారు. వరి నారు వేసే సమయంలో యూరియాతో పాటు పొటాషియం కూడా కలిపి రైతులు ప్రధాన పొలంలో వేసుకోవాలన్నారు. దీని వలన మొక్కకు రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు గింజ నాణ్యత బాగా రావడంలో తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ లక్ష్మీనారాయణ, కెవికె శాస్త్రవెత్తలు రాంబాబు, కిషోర్, ఎఓ రాకేష్, ఎఇఓలు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు



**కేసముద్రం, ఆగస్టు 2, ప్రభాతవార్త**

మండలంలోని క్యాంపుతండ శివారు మా త్రుతండా అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర పరిధిలోని గర్భిణీలు, బాలింతలను సమావేశ పరచి తల్లిపాలు, ముర్రుపాల ఆవశ్యకత గురించి వారికి అవగాహన కలిగించారు. డబ్బాపాలు వద్దు-తల్లి పాలు ముద్దు అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సపావట్ అమి మ్రదీపక్, అంగన్‌వాడీ టీచర్లు తిరునగరి వాణి, స్వప్న, నీల, ఆశ వర్కర్లు నాగలోక్ష్మి, ఉపేంద్ర, పంచాయతి కార్యదర్శి వినయ్ పాల్గొన్నారు.

## మట్టెవాడ ఎహెచ్‌ఎస్‌లో వైద్య శిబిరం

**గూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త**



మండలంలోని మట్టెవాడ గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమోన్నత పాఠశాలలో బుధవారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించినట్లు అయోధ్యాపురం పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ యమున తెలిపారు. ఎహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థులు కొందరు అస్వస్థతకు గురైనట్లు తమ దృష్టికి రావడంతో వెంటనే పాఠశాలలో క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. మట్టెవాడ సబ్‌సెంటర్ సిబ్బంది ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు తెలిపారు.

**నేడు నులిపురుగుల నివారణ కార్యక్రమం...**

జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 3న మండలంలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో బాల బాలికలకు నులి పురుగు నివారణ మందు అల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సి వైద్యాధికారులు యమున, రాంబాబు తెలిపారు.

## వరద భాధితులకు ఆర్థికసాయం



**కేసముద్రం, ఆగస్టు 2, ప్రభాతవార్త**

గోవిందరావుపేట మండలం ప్రాజెక్టు నగర్ గ్రామంలో ఇటీవల సంభవించిన వరద విపత్తుకు గురై సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు కేసముద్రం ఆకాష్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు వోలం బుచ్చిలింగం, సువర్ణల ఆధ్వర్యంలో నిత్యావసర కిట్లను అందజేసారు. ఈమేరకు బుధవారం ములుగు జిల్లా సేవా భారతి ఆధ్వర్యంలో ఈ నిత్యావసర సరుకుల కిట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగిందని వారు తెలిపారు. మొత్తం రూ.1.17 లక్షల విలువ గల కిట్లను 78 వరద భాధిత కుటుంబాలకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సేవాభారతి జిల్లా ప్రముఖ్ చల్లగురుగుల మల్లయ్య, ముక్కు సుబ్బారెడ్డి, వోలం శ్రీనివాస్, మంచన మనోహర్, దినేష్, రమేష్, రామరాజు సమ్మయ్య, సుధాకర్‌రెడ్డి, తిరుపతి, జనార్ధన్, సత్యనారాయణ, సాయికుమార్ పాల్గొన్నారు.




## పాఠశాల విద్యలో 'తొలిమెట్టు' నిరంతర ప్రక్రియ

**జిల్లా అకడమిక్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్**

**గూడూరు/కేసముద్రం, ఆగస్టు 2, ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాల విద్యలో తొలిమెట్టు కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, దీనిని త్వరలో హైస్కూల్ స్థాయిలో కూడా అమలు చేయబోతున్నారని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. గూడూరు, కేసముద్రం మండలాల్లో తొలిమెట్టు (ఎఫ్ఎల్ఎన్) శిక్షణా శిబిరాలను బుధవారం నుండి ప్రారంభించగా ఆయా కేంద్రాలను ఎవిఓ సందర్శించి ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. తొలిమెట్టు కింద తయారు చేసి ఉపాధ్యాయులకు అందజేస్తున్న మాడ్యుల్స్ విద్యార్థులకు సులభ తరంగా విషయబోధన చేయడంలో ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. పాఠ్యాంశాల భోధనకు ఉపాధ్యాయులు కష్టపడాల్సిన పని లేదని మాడ్యుల్స్ ఆధారంగా విద్యార్థులే విషయ పరిజ్ఞానం పొందేందుకు కష్టపడాల్సి ఉంటుందన్నారు. ఒకప్పటి లాగా కాకుండా ఉపాధ్యాయులు కేవలం ఫెసిలిటేటర్లుగా మాత్రమే ఉంటారన్నారు. తరగతిలో వెనకబడి ఉన్న విద్యార్థులపై మాత్రమే ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి వారి వికాసానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఇ-కాంటెంట్లు, క్యూఆర్ కోడ్ సౌలభ్యాలను ఉపయోగించి విషయ పరిజ్ఞానం సాధించేలా ఉపాధ్యాయులు అవగాహన కలిగించాలన్నారు. అధికారుల పర్యవేక్షణలో ఉపాధ్యాయులపై ఎలాంటి ఒత్తిళ్లు ఉండబోవని, పాఠ్యాంశాల బోధనలో పూర్తి స్వేచ్ఛను ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 1 నుండి 5 తరగతులు బోధించే ఉపాధ్యాయులకు ఈనెల 2 నుండి 8 వరకు తెలుగు, ఆంగ్లము, గణిత బోధనలపై దశలవారీగా తొలిమెట్టు శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణా శిబిరంలో వివిధ పాఠశాలలకు చెందిన 63 మంది ఉపాధ్యాయులు హాజరుకాగా కేంద్ర ఇంచార్జి పొడెం కాంతారావు, కోర్స్ డైరెక్టర్ కె.హనుమంతరావు, స్టేట్ రిసోర్స్ పర్సన్ (తెలుగు) చక్రవర్తుల శ్రీనివాస్, విషయ నిపుణులు రజిత, పవన్‌లు పాల్గొన్నారు. కేసముద్రంలోని విలేజి హైస్కూల్‌లో నిర్వహించిన శిబిరంలో నోడల్ హెచ్ఎం కొత్త జగన్మోహన్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్లు రౌతు లక్ష్మీనారాయణ, రాగి సోమనర్సయ్యచారి, జిల్లా పరిశీలకుడు ముదిగిరి సదయ్య, ఎమ్మార్సీ సిబ్బంది భిక్షపతి, సరిత, నాగవాణి పాల్గొన్నారు.

## తొలిమెట్టు శిక్షణకు నిధులు విడుదల చేయాలి

**కేసముద్రం, ఆగస్టు 2, ప్రభాతవార్త**

మండలస్థాయి తొలిమెట్టు శిక్షణ కార్యక్రమానికి ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని టిపిఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి డిమాండ్ చేసారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో టిపిఆర్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు ప్రస్తుతం పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, 317జిఓ ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులందరికీ త్వరలో న్యాయం జరుగుతుందన్నారు. అదేవిధంగా పెండింగ్ బిల్లుల సమస్యతో పాటు త్వరలో పిఆర్‌సి కమీషన్ వేయించి ఐఆర్ ఇప్పించే భాధ్యతను టిపిఆర్‌టియు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్‌టియు మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు బీరం జనార్ధన్‌రెడ్డి, గోపాల శ్రీధర్, రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు రవీందర్, గోపి, భాస్కర్, శంకర్, ఉపేందర్, లక్ష్మణ్, శ్రీనివాసరెడ్డి, కిరణ్‌రెడ్డి, ఉమేష్, కోటి పాల్గొన్నారు.



# పంట నష్ట వివరాలను కేంద్ర బృందానికి వివరించిన స్పెషలాఫీసర్

## ఎస్. క్రిష్ణ ఆదిత్య, ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు, జూలై 2, ప్రభాతవార్త :** నీట మునిగిన పంట నష్ట వివరాలను, దెబ్బతిన్న చెరువులు, రోడ్ల వివరాలను ములుగు జిల్లా స్పెషలాఫీసర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలు ఏడుగురు సభ్యుల కేంద్ర బృందానికి వివరించారు. ఎన్.డి.ఎం.ఏ జాయింట్ సెక్రటరీ కునాల్ సత్యార్థి (టీం లీడర్), డిప్యూటి సెక్రటరీ అనిల్ గైరోల, రీజినల్ ఆఫీసర్ కుష్వా, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి డైరెక్టర్ రమేష్ కుమార్, మినిస్ట్రీ అఫ్ అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ పూనుస్వామి, హైదరాబాద్ ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ శ్రీనివాసులు, పవర్ భవ్య పాండే, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ఇండ్లు, రహదారులతో పాటు వివిధ శాఖలకు జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు పర్యటించారు. ఈ బృందం జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తారు. ములుగు, భూపాలపల్లి రెండు జల్లాల్లో పర్యటన తరువాత ములుగు జిల్లా కలెక్టరేట్‌లో వరదల కారణంగా దెబ్బతిన్న, నష్టపోయిన వివరాలను కేంద్ర బృందానికి వీడియో పవర్ ద్వారా ఇలా త్రిపాఠి వివరించారు. జూలై 18 నుండి 28 వరకు 776.3 ఎంఎం వర్షం 9 మండలాల్లో కురిసిందని వివరించారు. జూలై 27 న ఒకే రోజు కురిసిన వర్షానికి పెద్ద ఎత్తున జంపన్న వాగు వరదలు రావడం ఇదే తొలిసారి అని అన్నారు. జిల్లాలో వరి 3135 ఎకరాలు, పత్తి 3020, మిర్చి 124, హార్టికల్చర్ క్రాప్స్ 38, సాండ్ కాస్టింగ్ 1450 ఎకరాలు, మొత్తం 7766 ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. వరదల వల్ల 54 గ్రామాలు, 27 లోతట్టు ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయని వారికి వివరించారు. వరదలు వల్ల 17 మంది మానవ నష్టం జరిగిందని తెలిపారు. 642 జంతువులు చనిపోయాయని, 10 చెరువులు దెబ్బతిన్నవని, కెనాల్స్ 32, దొడ్ల బ్రిడ్జి, పాక్షికంగా దెబ్బతిన్నాయని కలెక్టర్ వివరించారు. పీఆర్ రోడ్లు 48, 100.5 కి.మీ ఆర్ అండ్ బి రోడ్లు 31, 24.12 కి.మీ. టిడబ్లుఈ రోడ్లు 17, 7.12 కి.మీ మొత్తం 96 రోడ్లు, 131.22 కి.మీ రోడ్లు దెబ్బ తిన్నాయని ఆమె తెలిపారు. 33 కె.వి 94, 11 కెవి 373, ఎల్టీ 621, డిటిఆర్ 172 విద్యుత్ పోల్స్ దెబ్బతిన్నాయని అన్నారు. 2300 టన్నుల చేపలు కోల్పోవడం జరిగిందన్నారు. జిల్లాలో 49 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 5861 మందికి ఆశ్రయం కల్పించినట్లు తెలిపారు. ఎన్డిఆర్ఎఫ్ రెస్క్యూ టీములు పనిచేశాయని అన్నారు. ప్రైవేటు బోట్లు, స్విమ్మర్‌లను, అన్ని మండలాల్లో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జిల్లాలో అంచనాలకు మించి వర్షం కురిసిందని, అధికారులు సమన్వయంతో పనిచేసారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ గౌస్ ఆలం, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జదేవ్, ఆర్డీవో కే. సత్యపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, ఈడిఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నులిపురుగుల నివారణ దినోత్సవం

## డా. అల్లెం అప్పయ్య



**ములుగు, జూలై 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత ్వం ఆదేశం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం మేరకు నేడు ములుగు జిల్లాలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్స వం నేడు నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య తెలిపారు. జూలై 20 న 2023 ని జరుగాల్సి న ఈ కార్యక్రమం భారీ వర్షాలకు 3న వాయిదా వేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ నెల 3న ములుగులోని టిఎస్ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో లాంఛనంగా ప్రారంభించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అంగన్‌వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలో, జూనియర్ కళాశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ ట్యాబ్‌లెట్ వేస్తారని తెలిపారు. జిల్లాలో కండ్ల కలక జబ్బు వలన ఆందోళన పడవలసిన అవసరం లేదని తెలిపారు. కండ్ల కలకతో ఉన్నట్లయితే, వారికొ కొంచెం దూరంగా ఉండాలని, వారు వాడిన వస్తువులను వాడరాదని సూచించారు. కల్లకలక వస్తే కళ్లద్దాలు వాడటం మంచిదని, ఐసోలేషన్‌లో ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది ఈ కనీస జాగ్రత్తలు పాటించాలని అనా న్నరు. ఎవరైనా అల్బెండజోల్ వేసుకోవడం తప్పిపోతే వారికి 10 తారీఖు వరకు వేస్తారని పేర్కొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఈస్ట్‌జోన్ డీసీపీ

**చెన్నారావుపేట, ప్రభాతవార్త**

వరంగల్ ఈస్ట్‌జోన్ రవీందర్ చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్‌ను గురువారం సందర్శించారు. ఆకస్మికంగా వచ్చిన డీసీపీ పోలీస్‌స్టేషన్‌లో పలు రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే హరితహారం కార్యక్రమంలో భాగంగా పోలీస్‌స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ హరితహారంలో పోలీసుయంత్రాంగం పాలుపంచుకోవాలన్నారు. అలాగే సిబ్బంది శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులు ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అమలు చేస్తూ ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సిఐ హతిరామ్, ఎస్ఐ మహేందర్, ఏఎస్ఐ లక్ష్మణమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీంగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే తెలుపాలి



**మహబూబాబాద్, ఆగస్టు02, ప్రభాతవార్త**

పోలీంగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని అఖిలపక్ష పార్టీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు. బుధవారం ఐడివోసిలో అఖిలపక్షపార్టీ ప్రతినిధులతో ఓటర్ల జాబితాకు అనుగుణంగా చేపడుతున్న పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరన మాట్లాడుతూ.. జిల్లాలో మహబూబాబాద్ నియోజకవర్గంలో 275, డోర్నకల్ నియోజకవర్గంలో 256మొత్తంగా 531 ఉన్నాయన్నారు. అలాగే పాక్షిక నియోజకవర్గాలైన పాలకుర్తికి చెందిన పెద్దవంగర, తొర్రూరు, ములుగు నియోజకవర్గానికి చెందిన కొత్తగూడ, గంగారం, ఇల్లందుకు చెందిన గార్ల, బయ్యారం మండలాలకు సంబందించి 233పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని మొత్తంగా జిల్లాలో 764పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు వివరించారు. పోలింగ్ కేంద్రాల అభ్యంతరాలు 3వ తేదిలోగా తెలుపాలన్నారు. ఆగస్టు 21న ఓటర్ల తుదిజాబితా ప్రచురిస్తున్నందున ముసాయిదాపై తమ అభిప్రాయాలను అందజేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం 2కిలోమీటర్ల పరిధిలోనే ఉండాలన్నది ప్రభుత్వ నిబందన అని అందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో ఆర్డివోలు అలివేలు, రవీంద్రనాథ్, ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నుండి మార్నేని వెంకన్న, గద్దె రవి, కాంగ్రెస్ నుండి ఎస్.నాయుడు, బిజెపి నుండి లక్ష్మినర్సి ంహరావు, ఎలక్షన్‌విభాగం అధికారులు అనురాధబాయి, శ్యామ్ పాల్గొన్నారు.

# బొగ్గు రవాణ కుంటు పడకుండా చర్యలు చేపట్టాలి




## ఏరియా జీఎంల సమీక్షలో సీఎండీ శ్రీధర్

**కోల్‌బెల్ట్, ఆగస్టు02, ప్రభాతవార్త**

వర్షాల కారణంగా బొగ్గు రవాణ కుంటుపడకుండా చూడాలని, అత్యవసర వినియోగం కోసం బొగ్గును గ్రౌండ్ స్టాక్ చేసుకోవాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సింగరేణి భవన్ నుండి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. భూపాలపల్లి ఏరియా నుండి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల్లోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఎటువంటి ఆటంకం లేకుండా బొగ్గు సరఫరా చేయాలని సూచించారు. ఓపెన్‌కాస్టు గనులలో వర్షాల కారణంగా నిలిచిన నీటిని తోడి బయటకు పంపివ్వకుండా అవసరమైన పంపులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వర్షం లేనందున ఉత్పత్తిని తిరిగి ప్రారంభించుటకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. భూపాలపల్లి ఏరియాలో ఆగస్టు మాసంలో 1.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 1.95 లక్షల టన్నులను రవాణా చేయాలని, రోజుకు కనీసం 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, ఏజిఎం జోతి, కవీంద్ర, అజ్మీర తుకారాం, రామక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

# బట్టలు పంపిణీ చేసేన ఐటీడీఏ పీఓ

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

గవర్నర్ ఆర్ఐటీఐ ఏటూరునాగారం ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో కొండాయి పరిసర ప్రాంతాల్లో వరదలు వచ్చి నిరాశ్రయులైన వారికి బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ ఐఏఎస్, ఏపీఓ వసంతరావు, ఏఓ రఘు, గ్రామసర్పంచ్ ఈసం రామ్మూర్తి, ఐటీఐ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, సూపరిడెంట్ కుమారస్వామి, ఎండి.సాదిక్, విక్రమ్, మువీన్ కుమార్, పాపారావు, నరేష్, కొండల్, రిజ్వాన బేగం, శ్రీనివాస్, కృష్ణప్రసాద్, వెంకటలక్ష్మి, ఐటిఐ స్టాఫ్ ఆధ్వర్యంలో 120 కుటుంబాలకు రూ.50వేలతో బట్టలు పంపిణీ చేయడం జరిగింది.



# ఎఫ్ఎల్ఎస్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

## డీఈవో వాసంతి

**రాయపర్తి, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎల్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాంసతి అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు 2.0 శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఒకటి నుంచి 5వ తరగతికి భోదిస్తున్నటువంటి ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎస్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అభ్యాసనా సామర్థ్యాలు అవసరం పెంపొందించే విధంగా అందరు ఉపాధ్యాయులు సంసిద్ధులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ అధికారి జిసిడివో ఫ్లోరెన్స్, డీసీఈబీ సెక్రటరీ గారే కృష్ణమూర్తి, మండల విద్యాశాఖ అధికారి నోముల రంగయ్య, ఎఫనఎల్ఎస్ నోడల్ అధికారి జిసిడివో ఫ్లోరెన్స్, డీసీఈబీ సెక్రటరీ గారే కృష్ణమూర్తి, మండల విద్యాశాఖ అధికారి నోమలు రంగయ్య, ఎఫ్ఎల్ఎస్ నోడల్ అధికారి పి.ఆనందం, ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రావుల భాస్కరరావు, ఉపాధ్యా శిక్షణ ఉపాధ్యాయులు ఆర్పీలు, సిఆర్పి, ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

